నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం
1 మే 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# బెట్టింగ్ బాలినేనిని ఓడిద్దాం..
# జనార్ధన్ గెలిపిద్దాం

వైకాపా హయాంలో ఒక్క ఇల్లయినే పూర్తి చేశారా

చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ఏపికి పరిశ్రమలు క్యూ

ప్యూన్ నుంచి గ్రూప్ -1 వరకు సింగిల్ నోటిఫికేషన్‌తో ఉద్యోగాలన్నీ భర్తీ

కక్ష సాధింపులు ఉండవు, చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టను

ప్రకాశం జిల్లాను ఫార్మా హబ్‌గా చేస్తాం

ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం

తెదేపాలో చేరిన ఇద్దరు ఒంగోలు కార్పొరేటర్లు

ఒంగోలు యువగళం సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్





ఒంగోలు, మేజర్‌న్యూస్: నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఏపికి పరిశ్రమలు క్యూ కడతాయి, పెద్దయెత్తున నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. నగరంలోని గుంటూరు రోడ్డులోని ఏ1 కన్వేన్షన్ హాల్ ఎదురు ప్రదేశంలో నారా లోకేష్ యువతతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్టు గోపి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చాక పక్క రాష్ట్రం నుంచి ఉద్యోగాల కోసం ఎపికి వచ్చేలా అభివృద్ధి చేస్తామన్నారు. అయిదేళ్లలో మిగతా 7లో

# కూటమిని తట్టుకునే శక్తి ఎవరికీ లేదు

ఒక్క అవకాశం పేరుతో జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు

దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రాని మిగిల్చాడు

మన రాష్ట్రాన్ని కాపాడుకోవల్సిన అవసరం ఎంతైనా ఉంది

ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు అండగా టిడిపి

ఎంపిగా మాగుంటను, ఎమ్మెల్యేగా డోలాను గెలిపించండి

బహిరంగ సభలో సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ

బాలకృష్ణకు ఘనస్వాగతం పలికిన మాగుంట, డోలా, దామచర్ల సత్య



మద్రిపూడి, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమిని తట్టుకొనే శక్తి ఎవరికీ లేదని సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మద్రిపూడిలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఒక్క అవకాశం పేరుతో అధికారం చేపట్టిన సిఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. సుపరిపాలన అందిస్తారని ప్రజలు నమ్మి జగన్‌కు అధికారం అప్పగిస్తే దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని మిగిల్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రాన్ని గంజాయి సరఫరాలో మొదటి స్థానంలో నిలిపారని ధ్వజమెత్తారు. పెరిగిన ధరలతో పేదలు కనీసం ఒక్కపూట కూటికి కూడా నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి తెలుగువాడి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు నాడు దివంగత మహానేత స్వర్గీయ నందమూరి మిగతా 7లో

ఉత్తరక్రియలు



ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు మారుపేరైన మా ఇంటిదైవం
కీ॥శే॥ శ్రీ మాగుంట విజయ్‌రెడ్డి గారు
(విజయ్‌బాబు)
తేది.22-04-2024 సోమవారం స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
పెద్దకర్మ : తేది.02-05-2024 గురువారం ఉదయం 11.30గంటలకు
మాగుంట నివాసం, సరస్వతినగర్, నెల్లూరు నందు జరుగును. కావున తెలియజేయడమైనది.
పార్వతమ్మ & కీ॥శే॥ మాగుంట సుబ్బరామరెడ్డి
మమతా రెడ్డి — స్నేహలత రెడ్డి
సుబ్బరామ రెడ్డి — గీతాలత & శ్రీనివాసులు రెడ్డి
సమాలిని & శివకుమార్ రెడ్డి — సుహాసిని & మధుసూదన రెడ్డి
మాగుంట కుటుంబ సభ్యులు

# మీ బిడ్డను ఆశీర్వదించండి

కూటమి నేతల మాటలు నమ్మొద్దు - బాబుకు ఓటేస్తే సంక్షేమ పథకాలు కట్

ఫ్యాన్‌కు ఓటెయ్యండి, మళ్లీ సంక్షేమ ప్రభుత్వాన్ని స్థాపించుకుందాం

టంగుటూరు సిఎం వైస్ జగన్మోహన్‌రెడ్డి రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం

టంగుటూరు, మేజర్‌న్యూస్ : నాయకుడు అంటే ప్రజల్లో నమ్మకం ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన టంగుటూరు ట్రంకు రోడ్డులో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచారం నిమిత్తంలో భాగంగా ముఖ్యమంత్రి రోడ్‌షోలో పాల్గొని పార్టీ నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు



నాయకుడంటే నమ్మకం ఉండాలని, ఆ నాయకుడు ప్రజలకు చేసే మంచి పనుల గురించి ప్రజల హృదయాలలో గుర్తిండిపోవాలని తెలిపారు. నాయకుడు అంటే చెప్పిందే చేసి చూపించాలని తెలిపారు. 58 నెలలు ముఖ్యమంత్రిగా పనిచేసే ఈరోజు మీ ముందుకు వచ్చానని మరొకసారి అవకాశం కల్పించాలని కోరారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు పెత్తందారి పక్షాన ఉన్నాడని తెలిపారు. రానున్న ఎన్నికలలో ఎంపీ, ఎమ్మెల్యేలను ఎన్నుకోవడం కాదని పేద ప్రజల జీవితాలను తలరాతను మార్చే ఎన్నికలని తెలిపారు. మీ బిడ్డ ఇచ్చిన పథకాలు కొనసాగాలంటే చంద్రబాబును సాగనంపాలని తెలిపారు. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే తానిచ్చిన పథకాలను తీసివేస్తారని తెలిపారు. చంద్రబాబుకు ఓటు వేస్తే చంద్రముఖిని లేపినట్లు అవుతుందని, ఆ చంద్రముఖి లేచి మీ రక్తం తాగుతుందని ఆరోపించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న మిగతా 3లో

## మాల్యాద్రి సేవలు అమూల్యమైనవి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె మాల్యాద్రి కళాశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కళాశాల విద్య ఆర్జెడి కళావతి చెప్పారు. మంగళవారం మాల్యాద్రి పదవీ విరమణ సందర్భంగా కళాశాలలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాల్యాద్రి ఉత్తమ అధ్యాపకుడిగా, అత్యుత్తమ ప్రిన్సిపాల్ గా పురస్కారాలు అందుకున్నారని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమణ రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ పి సి సాయిబాబు, డాక్టర్ బి శరత్ బోస్, అలపర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు. చేబ్రోలు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి,అద్దంకి కళాశాల ప్రిన్సిపల్ మోహన్ రావు తదితరులు ప్రసంగించారు. చివరిలో కళాశాల సిబ్బంది మాల్యాద్రిని ఘనంగా సత్కరించారు.

## రాష్ట్రాభివృద్ధికి టిడిపిని గెలిపించండి

**- సూపర్ సిక్స్ పథకాల ఎన్నికల ప్రచారంలో నాయకులు**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నాయకత్వంలో టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని మండల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు అన్నారు. టీడీపీ అధిస్థానం పిలువుమేరకు కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో ప్రజాసంక్షేమానికి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పుల్లగూరపల్లి, ఉప్పలపాడు పంచాయతీలలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో టిడిపి జనసేన బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు చదువుకునే పిల్లల ప్రతివిద్యార్థికి తల్లులకు తల్లికి వందనం కింద రూ.15వేలు, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ,రైతులకు ఆర్థికసాయం కింద సంవత్సరానికి 20వేలు, ప్రతి మహిళకు నెలకు 15వందలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు నిరుద్యోగభృతి, యువతకు ఉద్యోగవకాశాలు ఇవ్వనున్నట్లు అదేవిధంగా వివిధ వర్గాల ప్రజల ఆర్థిక సంక్షేమాభివృద్ధికి మంగళ వారం ప్రకటించిన ఉమ్మడి మ్యానిఫెస్టో అంశాలను వివరించి వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటానికి టీడీపీ యంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిలను ఆశీర్వదించి భారీమెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలో అవినీతి దోపిడీ ఆరాచక మాఫియాల వైసీపీ ప్రభుత్వానికీ చరమగీతం పాడాలని టిడిపిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి వెంట కదిలి వస్తున్న వైసీపీ నేతలు

- పూనూరు మాజీ ఎంపీటీసీ, వైసిపి గ్రామ శాఖ అధ్యక్షుడు టిడిపిలోకి చేరిక
- పార్టీ కండువాలు కప్పిన ఎమ్మెల్యే ఏలూరి





పర్చూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో వైసిపి ఖాళీ అవుతుంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో ప్రతిరోజు వందల సంఖ్యలో వైసీపీ నేతలు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే దాదాపుగా పర్చూరు, యద్దనపూడి, చిన్నగంజాం, మార్టూరు, ఇంకొల్లు, కారంచేడు మండలాల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తెలుగుదేశం పార్టీలో చేరారు. తాజాగా యద్దనపూడి మండలం పూనూరు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ ప్రెసిడెంట్ దుగ్గినేని కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ దరువురి రాజేశ్వరి, వార్డ్ మెంబర్ దుగ్గినేని భ్రమరాంబ తెలుగు దేశం పార్టీలో చేరారు. వారితోపాటు నాగులపాలెం, పర్చూరు నెహ్రూ కాలనీ, ఇంకొల్లు, స్టాలిన్ పేట, అడుసుమల్లి, పెద్దగంజాం నుంచి పలువురు నాయకులు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు.

**పూనూరు నేతలు...**

వైసిపి గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడుదుగ్గినేని కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తమ్ములూరి అంజయ్య, ఐమాల కృపారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, మేళం ఏసోబు, బొల్లా సామ్సన్, దుగ్గినేని కిరణ్ కుమార్, దుగ్గినేని నాగేశ్వరరావు, కొండా లాజర్, కొండా రత్నరాజు, బత్తుల రామయ్య, వి.వెంకటస్వామి, వంజా పోతురాజు, బత్తుల రమేష్‌లతో పాటు పలువురు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పార్టీలో చేరారు.

**పెద్దగంజాం...**

పెద్దగంజాం పడమటి బజార్ బజార్‌కు చెందినకోమట్ల వెంకటరామిరెడ్డి, కోమట్ల సోమసుందర్ రెడ్డి, కోమట్ల హనుమంతు రెడ్డి, వలేటి సుందరరామిరెడ్డి, కోమట్ల శివనాగరాజు రెడ్డి, షేక్ బాబావాలి, అశోద యలమందరెడ్డి, బొడ్డ యలమందారెడ్డి, గడ్డం కోటయ్య, గడ్డం సుబ్బారావు, గడ్డం బ్రహ్మయ్య, యల్లవల్లి సోమయ్య, యల్లవల్లి వెంకటేశ్వర్లు, గడ్డం వెంకట్రావు, గడ్డం ప్రసాదు, మిండ బ్రహ్మయ్య, నక్కల అనిల్ పాల్గొన్నారు.

**గోనసపూడి గ్రామంలో...**

మాదాస్ నాగబాబు, మాచవరపు అనిల్, సురేష్, నాగేంద్రబాబులు పార్టీలో చేరారు.

**బోడవాడలో...**

దేవరకొండ రామయ్య, దేవరకొండ నాగుల్ నతానీయులు, బందేల యేసు బాబు, దేవరకొండ శ్రీను, వలెటు వీరస్వామి, ఆకుల దివాకర్ బాబు, రంగశెట్టి రామకోటేశ్వరరావు పార్టీలో చేరారు.

**అడుసుమల్లిలో...**

పంచాయతీ వార్డు మెంబర్‌ఉట్ల ఆంజనేయులు, కాకాని సాంబయ్య, గౌరీ శంకర్, తోకల తేజ్ కిరణ్, రావి ఆదినారాయణ, చెన్నుపల్లి బ్రహ్మం, ఓట్ల నాగేశ్వరరావు, పోతిన నాగేశ్వరరావు, కట్ట చిన్న, తోకల పెద్ద వెంకటేశ్వర్లు, షేక్ హుస్సేన్, చెన్నుపల్లి సుబ్బారావు, చెన్నుపల్లి విజేంద్రం, చుండూరి ప్రసాద్‌లు పార్టీలో చేరారు.

**రాజుబంగారుపాలెంలో...**

చిన్నగంజాం మండలం రాజుబంగారు పాలెం పంచాయతీ కుక్కలవారి పాలెం కు చెందిన 12 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.కుక్కల లక్ష్మారెడ్డి అధ్వరంలో కుక్కల ఆదిశేషరెడ్డి, కుక్కల శ్రీరాములు రెడ్డి, కుక్కల ఏడుకొండల రెడ్డి, రామలింగం శ్రీనివాసరెడ్డి, కుక్కల శ్రీనివాసరెడ్డి, గడ్డతోటి సుబ్బా రావు, పెల్లేటి వెంకటేశ్వరరెడ్డి, దేవరకొండ శ్రీను, పిట్టు శివా రెడ్డి, కుక్కల నాగిరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు.

# ఘనంగా మహాకవి శ్రీ శ్రీ 114 వ జయంతి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: అభ్యుదయ భావాలను నేటి సమకాలిన సమాజంలోకి ప్రత్యేకించి యువతరానికి విద్యార్థుల్లోకి బలంగా తీసుకెళ్లడమే శ్రీ శ్రీ కి ఇచ్చే నిజమైన నివాళులు.బాపట్ల వెదుళ్ళపల్లి చైతన్య భవన్ లో శ్రీ శ్రీ 114 వ జయంతి సందర్భంగా జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం ఘంటసాల చైతన్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఘంటసాల చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తెలుగు కవిత్వాన్ని అభ్యుదయ విప్లవాల బాట పట్టించింది మహాప్రస్థానం అని అన్నారు. అభ్యుదయ సాహిత్యాన్ని శ్రీ శ్రీ అనంతరం వందలాది కవులు ప్రభావితంమై ప్రజా సమస్యలపై గళమెత్తి రచనలు చేశారన్నారు. శ్రీశ్రీ సినిమాలో సాహిత్యం తో కూడిన అభ్యుదయ గేయాలను ఎన్నో పాటలు రాయటం జరిగిందని వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ మహాప్రస్థానం అభ్యు దయ భావాలు కవితలు పద్యాలు పాటలు విద్యార్థులకు తె లిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శాస్త్రవేత్త డాక్టర్ అందె మురళి వరప్రసాద్, రైతు నాయకులు డివి రమణ య్య ఉద్యానవన శాఖ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో నడిపే అభ్యర్థికి ఓటేయండి




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యతలో 30 స్థానంలో, తలసరి ఆదాయంలో 11వ స్థానంలో, మానవ వనరుల అభివృద్ధి సూచికలో 25వ స్థానంలో ఉంటున్న నేటి పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపే అభ్యర్థులను గెలిపించాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఈనెల 30వ తేదీ న బాపట్ల లోని అతిథి నివాస్ కాన్ఫరెన్స్ హాలో జరిగిన మీడియా సమావేశంలో వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తోపాటు ఊరూ రా జనవిజ్ఞాన రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి, బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు గండూరి.వీర బ్రహ్మం, రాష్ట్ర హేతువాద సంఘం నాయకులు కరణం రవీంద్రబాబు లు ప్రసంగించారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా అత్యధిక ఎన్నికల వ్యయం జరగబోతున్న రాష్ట్రం గా ఆంధ్రప్రదేశ్ కానుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం 1000 కుటుంబాలు మద్యే పోటీ జరుగుతుందన్నారు. ప్రజలను కులాల వారీగా విభజించి కుల, మత ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి ఎన్నికలలో గెలవాలని రాజకీయ పార్టీలు భావించడం మంచిది కాదన్నారు. డబ్బులు, మద్యం లాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ రాష్ట్రవ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాలలో ఎన్నికల నిఘా పరిశీలకులుగా సీనియర్ రిటైర్డ్ అధికారులను నియమించిందని ,ఎన్నికల అక్రమాలను అరికట్టడానికి వారికి ఫిర్యాదులు చేయాలని పౌర సంస్థలు కు విజ్ఞప్తి చేశారు. మే 1,2 తేదీలలో పింఛన్ దారులను వారి ఇళ్ల వద్దనే పెన్షన్ అందించాలని, ఏప్రిల్ మొదటి వారంలో సచివాలయాల చుట్టూ ఎండలో తిరిగి 33 మంది వృద్ధులు మరణించారని,నేడు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితిని కల్పించటం దారుణం అన్నారు. రాజకీయ పార్టీలు ఘర్షణ వాతావరణాన్ని వదిలి, విద్వేష రాజకీయాలను మాని, వ్యక్తిగత దూషణలకు అవకాశం ఇవ్వకుండా ఎన్నికల ప్రచారాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## దద్దాలను ఎమ్మెల్యేగా గెలిపించండి

**- దద్దాల మంజుభార్గవి**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వైసీపీ అధిష్టానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో కనిగిరి అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా పోటీచేయుచున్న డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌ను మీబిడ్డగా ఆశీర్వదించి ప్రజాసేవకుడుగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేయడానికి ఎమ్మెల్యేగా గెలిపించాలని దద్దాల సతీమణి దద్దాల మంజుభార్గవి ప్రజలను కోరారు. మండలంలోని స్వగ్రామమైన పెదరాజుపాలెం గ్రామంలో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సర్పంచ్ పందిళ్ళ నాగమణి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకుని మీబిడ్డగా కుటుంబసభ్యుడిగా ఆశీర్వదించి జగనన్న సంక్షేమ ప్రభుత్వ స్థాపనకు ప్రతిఒక్కరు ఫ్యాను గుర్తుమీద ఓటువేసి వైసిపి అభ్యర్థులు దద్దాల నారాయణ యాదవ్, చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించాలని కోరుతూ వైసీపీ అధిష్టానం ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలు అందించి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వంతో మరిన్ని సంక్షేమ ఫలాలు అందించడానికి అదేవిధంగా కనిగిరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రతిఒక్కరూ తమ కుటుంబాన్ని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా స్వగ్రామంలో మహిళలు పెద్దఎత్తున దద్దాల మంజుభార్గవికి హారతులిచ్చి ఘనస్వాగతం పలకడం విశేషం. ఈ కార్యక్రమంలో దద్దాల మం జుభార్గవి వెంట సర్పంచ్ పందిళ్ళ నాగమణి, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కొత్తూరు ఎన్నికల ప్రచారంలో భాగ్య సీమ చౌదరి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని పిడికిటివానిపల్లి పంచాయితీ కొత్తూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సతీమణి భాగ్య సీమ చౌదరి, మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆమె గడప గడపకు తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని, వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చెయ్యాలని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఒక ఓటు, తాటిపర్తి చంద్రశేఖర్‌కి ఒక ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జనం ఆస్తులు దోచుకునేందుకు జగన్ సిద్ధం



**ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ప్రమాదంలో ప్రజల ఆస్తులు**

**ఆస్తులకు రక్షణకు టీడీపీనీ గెలిపించండి**

**ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అనగాని**

రేపల్లె మేజర్ న్యూస్: ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో జనం ఆస్తులు దోచుకునేందుకు జగన్ సిద్ధమైయ్యాడని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. మండలంలోని గుడ్డికాయలంక బేతపూడి గ్రామాలలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. గ్రామాలలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు అడుగడుగున పూలమాలలు గజమాలలు తో సత్కరించారు మహిళలు పెద్ద ఎత్తున హారతులు ఇచ్చి అనగానిని ఆశీర్వదించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు కాయకష్టం చేసుకుని కూడబెట్టుకున్న స్థిరాస్తులను దోచుకునేందుకు జగన్మోహన్ రెడ్డి రంగం సిద్ధం చేశారని ధ్వజమెత్తారు. భూములను దోచుకునేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా చేశారని విమర్శించారు. ఇప్పటికే ప్రభుత్వ ఆస్తులు, సహజ వనరులన్నింటినీ, తాకట్టు పెట్టి దాదాపు రూ.14 లక్షల కోట్లకుపైగా అప్పులు తెచ్చిన జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని అన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో దోచుకోవటం దాచుకోవడం తప్ప అభివృద్ధి లేదన్నారు. ప్రస్తుతం ప్రజల స్థిరాస్తులను పెట్టేందుకు రంగం సిద్ధం చేశాడని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారం లోనికి వస్తే జనం ఆస్తు లను తాకట్టు పెట్టేసినా ఆశ్చర్యం లేదన్నారు. ఈ చట్టాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ ప్రభుత్వం ప్రజలు కష్టపడి సంపాదించుకున్న ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ పత్రాలను హక్కుదారులకు ఇవ్వకుండా జిరాక్స్ కాపీలు మాత్రమే ఇవ్వా లంటూ సబ్ రిజిస్ట్రార్లకు ఇప్పటికే ఆదేశాలిచ్చారని తెలిపారు. రైతులను బెదిరించి భూములు లాక్కునేందుకే చీకటి చట్టాలను తెచ్చారని మండిపడ్డారు. ప్రజల ఆస్తి హక్కును హరించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ప్రజలందరూ ఓటు ద్వార వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. జనం ఆస్తులపై జగన్ పెత్తనం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజల ఆస్తులకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా వైఎస్సార్సీపీని చిత్తుగా ఓడించాలన్నారు. భగవద్గీత, బైబిల్, ఖురాన్ సాక్షిగా.. మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను అమలు చేశానని జగన్ అబద్ధాలు చెబుతున్నాడని మండిపడ్డారు. మధ్య నిషేధం, కరెంటు చార్జీలు, ఇసుక, పెట్రోలు, డీజిల్ ధరల పై ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారు. పాతిక లక్షల ఇళ్లు నిర్మిస్తామన్న హామీ నెరవేరలేదన్నారు. అంగన్వాడీ, ఆశా, హెూంగార్డులను మోసగించారు. సీపీఎస్ రద్దు, మెగా డీఎస్సీపై మాట తప్పి మడమ తిప్పాడని గుర్తు చేశారు. తనకు మేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీతతో సమానమంటూ ఆ పవిత్ర గ్రంథాలను కూడా జగన్ అవమానిస్తున్నాడని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే అవ్వ తాతలకు ఇచ్చే పింఛన్ 4000 రూపాయలు ఇస్తాం మని చంద్రబాబు నాయుడు చెప్పారని, ఏప్రిల్ నుండి 4000 రూపాయలు ఏప్రియల్, మే , జూన్ నెలల కు నెలకు ?1000 చొప్పున 3000 జూలైలో మన ప్రభుత్వం వచ్చాక ఇచ్చే 4000 కలిపి అవ్వ తాతలకు జూలై నెలలో 7000 రూపాయలు అందిస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో తనను మరల ముఖ్యమంత్రినీ చేస్తే ఇప్పుడు ఇస్తున్న 3000 రూపాయలను రానున్న మూడు సంవత్సరాలు ఇచ్చి, చివరి రెండు సంవత్సరాలు అంటే. 2028లో 250 రూపాయలు 2029 లో మరో 250 పెంచి 3500 వరకూ పెంచుకుంటూ పోతానని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. సగటున ఐదేళ్లలో ఒక అవ్వ తాత సుమారు 60 వేల రూపాయలు నష్టపోతున్నారని వివరించారు. మే 13న జరిగే సావిత్రి ఎన్నికల్లో సైకో పాలకు బుద్ధి చెప్పాలన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## మీ బిడ్డను ఆశీర్వదించండి

**మొదటి పేజీ తరువాయి** సమయంలో 1000 రూపాయల పింఛను 3000లు తాను అవ్వ తాతలు ఇచ్చానని తెలిపారు. నేరుగా వాలంటీర్ల ద్వారా అవ్వ తాతలకు పింఛను అందించానని కానీ చంద్రబాబు అది ఎందుకు చేయలేదని చంద్రబాబును ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో తాను ఇచ్చేపించిన వాలంటరీ ద్వారా ఇవ్వకుండా నిలిపివేశారని, దానికి కారణం చంద్రబాబు మనిషి ద్వారా ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు ఇవ్వటంతో ఆగిపోయింది తెలిపారు. ఈ పథకాలు ఇలాగ కొనసాగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఒంగోలు పార్లమెంటు వైకాపా అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర రెడ్డిని, కొండేపి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదిమూలపు సురేష్ ని గెలిపించి తిరిగి తమ ప్రభుత్వం వచ్చేలాగా ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని ముఖ్యమంత్రి జగన్ కొండేపి నియోజకవర్గం ప్రజలకు పిలుపు ఇచ్చారు. సీఎం రోడ్ షోకు నియోజకవర్గంలోని 6 మండలాలు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.



ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, వేమూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ న్యాయ సలహాదారుడు జూపూడి ప్రభాకరరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు, జిల్లాలోని పలువురు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాలకు అదనంగా బ్యాలెట్ యూనిట్లు

**మొదటి విడత సప్లిమెంటరీ ర్యాండమైజేషన్**

**జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాలకు అదనంగా పంపించే బ్యాలెట్ యూనిట్లకు మొదటి విడత సప్లిమెంటరీ ర్యాండమైజేషన్‌ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ మంగళవారం రాజకీయ పార్టీల సమక్షంలో ప్రకాశం భవనంలో నిర్వహించారు. ఈ రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య 15కి మించి ఉన్నందున కంట్రోల్ యూనిట్‌కు రెండో బ్యాలెట్ యూనిట్‌ను అనుసంధానం చేయాల్సి ఉండడంతో అందుబాటులో ఉన్న బ్యాలెట్ యూనిట్లతో ఈ ప్రక్రియను ఆయన చేపట్టారు. ఒంగోలు లోక్ సభ, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా 15 మంది కంటే ఎక్కువగా అభ్యర్థులు పోటీ చేస్తున్నప్పటికీ బ్యాలెట్ యూనిట్లు అందుబాటులో లేకపోవడంతో వాటిని సమకూర్చుకునేందుకు ప్రత్యేక సిబ్బందిని మంగళవారం బెంగళూరులోని బెల్ సంస్థ వద్దకు పంపించారు. ఈ సందర్భంగా ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు, వారి ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు కార్డులను కలెక్టర్ అందించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు డి. క్రాంతి కుమార్ (వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ), కాలేషా బేగ్ (టిడిపి), రసూల్, కోటేశ్వరరావు (కాంగ్రెస్ పార్టీ), బి.రాజశేఖర్ (బిజెపి), ఒంగోలు లోక్ సభకు పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థులు దేవిరెడ్డి బాలాంజనేయులు, రాయపాటి జగదీష్, వేసపోగు గురవబాబు, ధరణికోట లక్ష్మీనారాయణ, కొమ్ము యోహాను, కోటా వంశీకృష్ణ, బొడ్డు క్రాంతికుమార్, కోటా సూర్య తేజ, పొదిలి రాంబాబు పాల్గొన్నారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు, లోక్ సభకు పోటీ చేస్తున్న అభ్యర్థుల సమక్షంలో ఈ.వీ.ఎం.గోదాములను తెరిచి పటిష్ట బందోబస్తు మధ్య మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గములకు 649 బ్యాలెట్ యూనిట్లను పంపించారు. బెంగళూరు నుంచి అదనపు బ్యాలెట్ యూనిట్లు వచ్చిన తర్వాత గురువారం ఎఫ్.ఎల్.సి నిర్వహించి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్ నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఆర్. శ్రీలత, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్డీయే అసెంబ్లీ అభ్యర్థి స్వామికి కమ్యూనిస్టులు వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కొండపి నియోజకవర్గంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి డా. డోల బాలవీరాంజనేయస్వామికి సిపిఐ ఎంఎల్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా కొండపి నియోజకవర్గ పరిధిలోని మూసి వాగుకు సాగర్ నీరు అందించేందుకు కృషి చేయాలని, సంగమేశ్వరము ప్రాజెక్టు పూర్తి చేసి ఆయా ప్రాంత రైతులను ఆదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేయాలన్నారు. నియోజకవర్గంలో దళిత వాడలన్ని ముందుగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు కామ్రేడ్ డివిఎన్ స్వామి, జిల్లా నాయకులు కామ్రేడ్ లలిత కుమారి, కామ్రేడ్ విజయ సారథి, గ్రామ నాయకులు రామారావు, శివరామకృష్ణ, పాపినేని వెంకటేశ్వర్లు, పార్టీ ముఖ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలి

**ఎన్నికలు సజావుగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి**

**గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా పాదర్శకత, నిష్పక్షపాతంతో విధులు నిర్వర్తించాలని గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలు, డ్యూటీల విషయంలో పాటించాల్సిన నియమాలు, పోలీస్ శాఖ తరుపున ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై ప్రకాశం జిల్లాలోని పోలీస్ అధికారులతో గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి, జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుంటూరు రేంజ్ ఐజి మాట్లాడుతూ ఎన్నికలు సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. ఫ్రీ, ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులందరూ సమిష్టిగా సమర్ధవంతంగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అధికారులను హెచ్చరించారు. గ్రామాల్లో ముఖ్యమైన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, గ్రామాలను సందర్శించాలని, ఎన్నికల కోడ్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే



ట్రబుల్ మాంగర్స్, గత ఎన్నికల ఎలక్టోరల్ ఆఫెండర్లు, నేర చరిత కల్గిన వారిని బైండోవర్ చెయ్యాలని మరియు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ స్టేషన్ల సందర్శించాలని, అక్కడ ప్రణాళికాబద్ధమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం పటిష్ట బందోబస్తు, కేంద్ర సాయుధ బలగాల మోహరింపుతో తగిన భద్రతపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం మరియు ఇతర వస్తువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా, చట్ట వ్యతిరేఖ చర్యలకు పాల్పడినా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రకటన**

సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 10వ తరగతి మార్కు లిస్టులో మా బాబు పేరు ముందు ఇంటి పేరు లేకుండా సర్టిఫికేట్ వచ్చింది. PAVULURI LAKSHMI NARAYANA VIKYATH అనే పూర్తి పేరుతో సర్టిఫికేట్ మార్చి ఇవ్వవల్సిందిగా మనవి. అదే విధంగా నా పేరు PAVULURI SREE VIDHYA అని సర్టిఫికేట్‌లో వచ్చింది. VIDHYA పేరులో H తీసేసి PAVULURI SREE VIDYA అని మార్చి సర్టిఫికేట్‌ను మంజూరు చేయవల్సిందిగా సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డుకు విజ్ఞప్తి.

**ఇట్లు**
**పావులూరి శ్రీ విద్య**
**(విద్యార్థి తల్లి)**
**సెల్ : 9966745672.**

## అగ్నిప్రమాదస్తులకి రెడ్ క్రాస్ చేయూత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఏమి ఆశించకుండా సహాయం చేయటమే సేవ అని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు అన్నారు.కర్లపాలెం రాజీవనగర్ లో ఇటీవల జరిగిన అగ్ని బాధ్యుతులైన కొండేటి ధనలక్ష్మి కిఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాత్కాలిక గుడారానికి మెటీరియల్, వంట సామాగ్రి, నిత్యవసర సరుకులను అందించారు. బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బిఎస్ నారాయణ బట్టు ఆదేశాల మేరకు ఈ సహాయాన్ని అందించామని నిర్వాహకులు పోలీసు రావు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ వేసవిలో అగ్నిప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉన్నది కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రెడ్ క్రాస్ సభ్యులు ఏకశి రి నరసింహారావు, గంపాల వెంకటరెడ్డి, కర్లపాలెం ఆర్యవైశ్య సంఘం నాయకులు టి.లలిత బాబు. బి .రాంబాబు. సుభాని తదితరులు పాల్గొన్నారు .

## అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను గెలిపించాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్‌సీపీ ముస్లిం మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 17, 18వ వార్డు మదీనా మసీదు ఏరియాలలో మన వైఎస్ఆర్సీపీ ముస్లిం మైనారిటీ నాయకులు ఇంటింటికి పర్యటించి మతతత్వ పార్టీలను, ఆ పార్టీలతో కలిసి పోటీ చేస్తున్న పార్టీలకు ముస్లిం సోదరులు గుణపాఠం చెప్పాలన్నారు. బిజెపి, టిడిపి, జనసేన ఈ పార్టీలు గెలిస్తే ముస్లిం సోదరులకు 4శాతం రిజర్వేషన్ తీసివేయడం గాక ముస్లింలు ఎక్కువగా నష్టపోవాల్సి వస్తుంది. దయచేసి ఆలోచించి ఓటు వేయండి అని ముస్లిం సోదరుల ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగినది. మన ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ అభ్యర్థి అన్నా రాంబాబుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని 20, 21వ వార్డుల ఏరియా ముస్లిం ప్రజలను, వార్డ్ ప్రజలను కోరడం జరిగినది. వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్ కరీముల్లా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ మక్బుల్ బాషా, పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, జిల్లా మైనార్టీ ప్రధాన సెక్రటరీ షేక్ కరీంబాషా, వార్డెన్ నజీర్, షాది ఖానా కమిటీ, ముస్లిం కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ మెంబర్, పట్టణ, వార్డు ముస్లిం ముఖ్య నాయకులు, మైనార్టీ కమిటీలు, వార్డు నాయకులు, ముస్లిం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఉమ్మడి కూటమితోనే సాధ్యమని టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు బెజ్జం వెంకటేశ్వర్లు అన్నారు. కర్లపాలెం 130 వార్డులో టీడీపీ మ్యానిఫెస్టో వివరిస్తూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు 4000 వేలు,45 నిండిన వారికి 15000,సంవత్సరంకు 3 సిలెండర్స్ ఉచితం ,నిరుద్యోగులకు 3000 వేలు ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,ప్రతి రైతుకు ఏడాదికి 20000 ఇస్తున్నట్లు ప్రచారం నిర్వహిస్తూ మ్యానిఫెస్టో కరపత్రంలను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బెజ్జం వెంకటేశ్వర్లు ,కట్టా సుజాత ,షేక్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం తెలుగుదేశం పార్టీ



బాపట్లరూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు స్టూవర్టుపురం, బేతపూడి, వెదుళ్లపల్లి, వెదుళ్లపల్లి కొత్త పాలెంలో విస్తృత ప్రచారం చేశారు. పల్లె, పల్లెనా ప్రజలు వేగేశన నరేంద్ర వర్మరాజు కి బ్రహ్మరథం పట్టారు, మహిళలు మంగళహారుతులిస్తూ, విజయతిలకాలను దిద్దుతూ వెళ్లిన ప్రతిచోటా ఆయనకు ఘణస్వాగతం పలికారు. అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం తెలుగుదేశం పార్టీ అని స్థానిక సమస్యలపై ఆయన మాట్లాడుతూ తాగునీరు, వీధిలైట్లు, పంట కాలువల నిర్వహణ, మురుగు కాలువల ప్రక్షాళన, మొదలగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. స్టూవర్టు పురంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వైసీపి పాలనలో వీధిరోడ్లు అసంపూర్తిగా మిగిలాయన్నారు, ఒకటో వార్డులో ట్రాన్స్ ఫార్మర్ లేక నాణ్యమైన కరెంటు కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కమ్యూనిటీ భవనాన్ని నిర్మించి గ్రామాభివృద్ధికి సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు, ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చూపడంతో పాటు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. చదువుకుని ఉద్యోగాలు లేక అనేక వ్యసనాలకు యువకులను బానిసలుగా మార్చిన వైసీపీ కి సరైన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గంజాయిని విచ్చలవిడిగా జనాలపైకి వదిలి వైసీపి పాలకులు యువతరాన్ని నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమ తమ దగ్గర అన్ని ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వేగేశన యువతలో ధైర్యాన్ని నింపారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే? సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీలు బలపరిచిన నరేంద్ర వర్మ రాజు అనే తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను కుల మతాలకతీతంగా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్తవెలుగులు నింపుతామని వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజలకు హామీ ఇచ్చారు. చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలే కాకుండా ఎన్డీఏ రూపొందించిన మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో సమూలమైన మార్పులొస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను బాపట్ల ఎమ్మెల్యేగాను, అలాగే బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, సంకీర్ణ పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్పీ చేతుల మీదగా వీడ్కోలు సన్మానం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్.పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి, 2024 ఏప్రిల్ 30న మంగళవారం నాడు పదవి విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం నందు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఏస్.ఐ 1463 జీ. రామకోటేశ్వరరావు 1983 సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్ పోలీస్ శాఖ లోకి ప్రవేశించి నెల్లూరు జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ లలో, పోలీస్ శాఖకు చెందిన వివిధ విభాగాలలో విధులు నిర్వహించి ఎస్ఐగా పదోన్నతి పొందిన అనంతరం బాపట్ల డి.ఏస్.బి విభాగంలో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ తన 40 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందినాడు.ఏఎస్ఐ 869 అంగిరేకుల సుబ్బరాజు 1984 సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్ ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ లలో, పోలీస్ శాఖకు చెందిన వివిధ విభాగాలలో విధులు నిర్వర్తించి మొత్తం సర్వీసులో 42 రివార్డులను పొంది ప్రస్తుతం బాపట్ల డిసిఆర్బి విభాగంలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ తన 40 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందారు. 40 సంవత్సరాల పాటు సుదీర్ఘ కాలం పోలీస్ శాఖలో వివిధ హోదాలలో నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వర్తించినందుకు పోలీసు శాఖ తరపున వారికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు సేవలందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ తరువాత జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ, ఆరోగ్యం పై దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ అనంతరం ఏ విధమైన అవసరం వచ్చిన మీకు, మీ కుటుంబ సభ్యులతోపాటు మేము కూడా తోడుంటామని, ఏ అవసరం వచ్చిన పోలీస్ శాఖ నుండి మా వంతు సహాయాన్ని అందిస్తామని ఎస్పీ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్.ఐ డి.శ్రీనివాసరెడ్డి, పదవి విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంధాలయ రికార్డులు తనిఖీ



కర్లపాలెం,మేజర్ న్యూస్: కర్లపాలెం గ్రామంలోని గ్రంధా లయాన్ని వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి వి. సుబ్బరత్తమ్మ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రంధాలయాన్ని వార్షిక తనిఖీ నిర్వహి స్తామని అందులో భాగంగా కర్లపాలెం గ్రంధాలయాన్ని సందర్శించామ న్నారు. గ్రంధాలయ గ్రంధాలయంలో నిర్వహించే పని తీరును,పుస్తకాలు,పేపర్లు ఉంచే రీతిని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథలాధికారిటి వి రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారుల అకౌంట్లోకి డబ్బులు



కర్లపాలెం, మేజర్ న్యూస్: మే నెల పెన్షన్ ను పెన్షన్ దారు ల అకౌంట్లోకి జమ చేయడం జరిగిందని ఎంపీడీఓ నేతాజీ తెలిపారు. కర్లపాలెం 20 గ్రామ పంచాయతీ లలోని పెన్షన్ దారులు 5936 మందికి నేరుగా అకౌంట్ లో జమ అవుతాయని 2168 మందికి ఆయా సచివాలయా లలోని సచివాలయ సిబ్బంది వచ్చి ఇస్తారని తెలిపారు. వికలాం గులు, మంచాలకే పరిమితం అయిన తదితరు లకు ఇంటిం టికి వెళ్లి ఇస్తామన్నారు.ఎండలు మండుతున్న దృష్ట్యా ఎవ్వరు సచివాలయాల వద్ద కు రావద్దని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ద్వారానే సుపరిపాలన: జెడి శీలం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశంలో సుపరిపాలన ప్రజా సంక్షేమం తో కూడిన పాలన అందుతుందని కాంగ్రెస్ పార్టీ బాపట్ల ఎంపీ అభ్యర్థి జెడి శీలం తెలియజేశారు,ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నియోజకవర్గంలోని కొల్లూరు, వేమూరు,జంపని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పదేళ్ల బిజెపి ప్రభుత్వం పాలనలో కులాలు మతాల మధ్య అంతర్యం పెరిగిపోయిందన్నారు, మతతత్వ బిజెపి కొన్ని మతాలను అణగదొక్కే విధంగా చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని విమర్శించారు,ప్రధాని నరేంద్ర మోడీ తనకు వ్యతిరేకంగా ఉన్న ప్రతిపక్ష పార్టీలను తనకున్న అధికారంతో వేధిస్తున్నట్టు గుర్తు చేశారు, రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దోపిడి ప్రభుత్వం గా మారిందని విమర్శించారు.అసెంబ్లీ అభ్యర్థి బూరగ సుబ్బారావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నిత్యవసర వస్తువుల ధరలు పూర్తిగా పెరిగిపోయాయన్నారు,ప్రజలపై పన్నుల భారం పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు,కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అధికార ప్రతినిధి తాడికొండ వెంకటే శ్వరరావు,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి,మ ండల పార్టీ అధ్యక్షులు పాములపాటి మూర్తి,నిజాం పట్నం ఏడుకొండలు, నగేష్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆనంద్ బాబు,కృష్ణ ప్రసాదుల విజయం కోరుతూ ప్రచారం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో 225 బూత్ లో మంగళవారం కూటమి బలపరిచిన వేమూరు నియోజకవర్గ అభ్యర్థి నక్కా ఆనం దబాబు,పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి తేన్నేటి కృష్ణ ప్రసాద్ లకు మే 13 వ తారీఖున ఎలక్షన్ క్యాంపింగ్. ఓట ర్లను చైతన్యపరిచి ఇద్దరు అభ్యర్థులకు సైకిల్ గు ర్తు పైన ఓటు వేసి అఖండ మెజార్టీతో చంద్రబాబు నాయు డును ముఖ్యమంత్రిని చేయవలసిందిగా ప్రజలందరినీ చైతన్య పరచడం జరిగింది.ఈ ఓటర్ క్యాంపింగ్ 225 బూత్ లో ప్రచారం చేసిన తెలుగు దేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు జొన్నా దులు వెంకటేశ్వరరావు, కూరపాటి రఘు రామయ్య, మాచర్ల సత్యనారాయణ,అడిగోపుల శ్రీని వాసరావు, బట్టు నాగరాజు మాచర్ల మురళి,గుద్దంటి జగన్ మోహన్‌రావు మరియు కార్యకర్తలు అందరూ ప్రచారంలో



పా ల్గొని అభ్యర్థులు ఇద్దరికీ అఖండ మెజార్టీతో గెలిపించవలసిం దిగా కోరారు.

## ప్రభుత్వ వైద్యశాలకు బెంచీలు బహుకరణ





వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు ప్రభుత్వ వైద్యశాలలో రోగుల సౌకర్యార్థం వైద్యశాలకు గంగోత్రి వాటర్ ప్లాంట్ యాజమాన్యం ఆరు బెంచీలను బహుకరించారు.గంగోత్రి వాటర్ ప్లాంట్ యజమాని పాముల అనిల్ సుమారు రూ 80 వేల విలువచేసే ఆరు ఇనుపబెంచీలను వైద్యశాలకు అందజేశారు. మంగళవారం వైద్యశాల సూపరిండెంట్ కు అందించారు.ఈ సందర్భంగా వైద్యశాలఅధికారులు, సిబ్బందిగంగోత్రి వాటర్ ప్లాంట్ యజమాని పాముల అనిల్ నుఅభినందించారు,గతంలో కూడా వైద్యశాల ఆవరణలో గంగోత్రి వాటర్ ప్లాంట్ యాజమాన్యం కొన్ని బెంచీలు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు.సందర్భంగా పాముల అనిల్ ను వైద్య సిబ్బంది సత్కరించారు. వైద్యశాలలో వస్తువుల ఏర్పాటుకు దాతలు సహకరించాలని వైద్యశాల అధికారులు కోరారు.

## టీడీపీ సానుభూతిపరులు వైసీపీలో చేరిక



రేపల్లె, మేజర్‌న్యూస్: నగరం మండలం మంత్రివారిపాలెం పంచాయితీ నాగలవారిపాలెం గ్రామానికి చెందిన 50 కుటుంబాల టీడీపీ సానుభూతిపరులు మంగళవారం రాజ్యసభ సభ్యుల మోపిదేవి వెంకటరమణారావు సారధ్యంలో వైయస్సార్ పార్టీ లో చేరారు వీరికి ఎంపీ మోపిదేవి పార్టీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బాపట్ల జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పై ఉన్న నమ్మకంతో పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో టీడీపీ సానుభూతిపరులు నాగేశ్వరరావు, రాంకి, అలపర్తి జకరయ్య, గూడూరు కిరణ్, రాచోటి యాకోబు, గూడూరి యోహాను, గార్లపాటి సురేషు, అలపర్తి సుజాత, అలపర్తి మేరీ, గూడూరు దీనమ్మ,గూడూరు అలేఖ్య, గార్లపాటి రజిని, రాచోటి రవి, గూడూరు శ్యాం ప్రసాద్, దోనేపూడి సంసోను, బోదాల సుధాకర్, వల్లభనేని వెంకటేశ్వరరావు, సైకం ఏసుబాబు, పీత వెంకటేశ్వరరావు, నాగిడి నాగమల్లేశ్వరరావు నాయకత్వం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ఎమ్మెల్యే, ఎంపీల విజయం కోరుతూ ఆళ్ళమూడిలో ఇంటింటి ప్రచారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఆళ్ళమూడి గ్రామంలో మంగళవారం మే 13 వ తారీకు జరుగు ఎలక్షన్ క్యాంపింగ్ కి ప్రచార పర్వంలో బూత్ పరిధిలో నియోజకవర్గ అభ్యర్థి నక్కా ఆనంద బాబు, పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి తేన్నేటి కృష్ణప్రసాద్ లను అఖండ మెజార్టీతో గెలిపించవలసింది గా ప్రజలను చైతన్య పరచడమైనది. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ ను ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజులపాటి వెంకటేశ్వరరావు, గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి శాలెం రాజు, పల్లి కోన గ్రామ మాజీ సర్పంచులు రాయన్న ప్రసాద్ రావు, మండవ రామకోటేశ్వరరావు, ఎంపీటీసీ దున్న తిరుపతి బాబులతో పాటు ప్రచారంలో టిడిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి ఎన్డీఏ కూటమి పాలనతోనే సాధ్యం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వైసిపి అరాచక పాలనతో 30 సంవత్సరాలు వెనుకబడిపోయిన రాష్ట్ర అభివృద్ధి రానున్న సార్వత్రిక ఎన్నికల అనంతరం ఏర్పడబోయే కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి మెరుగుపడుతుందని రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కూటమీ అభ్యర్థి నక్కా ఆనందబాబు అన్నారు.భట్టిప్రోలు మండలం గొరిగపూడి, వరుకూటివారిపాలెం, దాసరిపాలెం, కన్నేగంటివారిపాలెం, వెంకటరాజు నగర్ పల్లిపాలెం,తూర్పుపాలెం ఓలేరు,గ్రామాలలో ఆయా గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని ఆనందబాబు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనందబాబు ఇంటింటికి వెళ్లి కూటమి రూపొందించిన కరపత్రాలను ఓటర్లకు అందించారు.అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పలు ప్రాంతాలలో గుమ్మడికాయల దిష్టి తీసి,హారతులు ఇచ్చి తిలకం దిద్ది స్వాగతం పలికారు.వారిని ఉద్దేశించి ఆనందబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.అవినీతి పాలన, జరుగుతున్న అక్రమాలు ప్రతి ఒక్కరూ గ్రహించి రాష్ట్రంలో ప్రభుత్వం మారే విధంగా సహకరించాలన్నారు.అన్ని



వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు అధికంగా ఉద్యోగాలు వచ్చే విధంగా, మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగే విధంగా అనేక పథకాల రూపకల్పన చేస్తున్నామన్నారు. రైతన్నలకు పెట్టుబడి సాయంగా రూ 20 వేలు సంవత్సరానికి అందించడం జరుగుతుందన్నారు.జగన్ కు ఓటు వేస్తే భూపత్రాలు మన చేతిలో ఉండవని ఈ విషయాన్ని రైతులు గమనించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి,పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి, అమరావతి రాజధాని నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. రాజధాని లేని రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదని,దుర్మార్గమైన ఆలోచనతో జగన్ రాజధాని లేకుండా చేశారన్నారు.కూటమి ప్రభుత్వం రాగానే అమరావతిని రాజధానిగా కొనసాగించేందుకు ఏర్పాట్లు జరుగుతాయ న్నారు. తనతోపాటు,బాపట్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెన్నేటి కృష్ణ ప్రసాదు ను అధిక మెజార్టీతో గెలుపొందించాలని కోరారు.ప్రచార యాత్రలో వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్,మండల పార్టీ కన్వీనర్ వాకా ఆనందశేషుబాబు,గొరిపూడి సర్పంచి గరికపాటి మల్లికా వెంకటేశ్వరరావు,రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,బట్టు మల్లికార్జునరావు,మోటూరు పుణ్య శ్రీనివాసరావు,యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,డొక్కు శ్రీనివాసరావులు,యడం వెంకటేశ్వరరావు (చిన్నోడు)బుర్ర గాంధీ, జంపని వీరయ్య,పరుచూరి భాస్కరరావు,ఇక్కుర్తి సాంబశివరావు (శివయ్య),ఇక్కుర్తి నాగయ్య,వీరంకి సత్యనారాయణ, ధూళిపాళ్ల అప్పారావు, ఎడం నాగరాజు,ఇక్కుర్తి వెంకటేశ్వరరావు, (బుల్లబ్బాయి)మద్దా చిన నాంచారయ్య,మూడు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బిల్లులు విపరీతంగా పెంచుతూ ప్రజలు నడ్డి విరుస్తున్న జగన్

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలపై విపరీతంగా పన్నులు వేస్తూ ప్రజలు నడ్డి విరిస్తున్నారని, బాదుడే బాదుడే కార్యక్రమంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ అన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ దర్శి పట్టణంలో కురిచేడు రోడ్డులోని మోహన్ డైరీ వద్ద నుండి బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్ వరకు రోడ్డు కి రెండు వైపులా ఉన్న షాపుల యాజమాన్యం, వారితో పాటు కాకతీయ నగర్, డి.వి.ఎస్ నగర్ వీధుల్లో డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఆయనతో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కరెంటు బిల్లులను పెంచి సామాన్యుల నడ్డి విరిచారు. చిరు వ్యాపారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెంచిన కరెంటు చార్జీలతో అల్లాడి



పోతున్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెంచారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచారని సామాన్య ప్రజానీకం డాక్టర్ లలిత్ సాగర్‌కి విన్నవించుకున్నారు. దర్శి ప్రజలకు మేము హామీ ఇస్తున్నాం అభివృద్ధి పట్టణంగా మారుస్తామని లలిత్ సాగర్ పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో లలిత్ సాగర్ తో పాటు దర్శి నగరపాలక చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి టౌన్‌లోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి పీటలు బహుకరణ



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని కొత్రవారి వీధిలో ఉన్న రామాలయం లో విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ ఆధ్వర్యంలో రామనామా జపమాల, రాముని పాటలు పాడటం జరిగింది. తదనంతరం బండ్రెడ్డి రజని, భక్త బృందం భక్తుల సౌకర్యార్థం ప్లాస్టిక్ పీటలు అందించారు.

## ఎన్నికలు సుజువుగా జరిగేలా సూక్ష్మ పరిశీలకులు సహకరించాలి: పరిమళ సింగ్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ అన్నారు. సూక్ష్మ పరిశీలకుల శిక్షణా కార్యక్రమం స్థానిక వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం జరిగింది. పిపిటి ద్వారా అవగాహన కల్పిస్తూ సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ ఇచ్చారు.ఎన్నికలు సజావుగా జరిగేలా సూక్ష్మ పరిశీలకులు సహకరించాలని పరిమళ సింగ్ చెప్పారు. గత ఎన్నికల్లో పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ సూక్ష్మ పరిశీలకులు మరింత శిక్షణ పొందాలన్నారు. విధులలో నిర్లిప్తం ఉండరాదన్నారు. తొలిసారిగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్నట్లు భావించాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో సూక్ష్మ పరిశీలకుల బాధ్యత చాలా కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారి,




కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. పోలింగ్ కేంద్రాలపై పూర్తిస్థాయిలో సూక్ష్మ పరిశీలకుల నిఘా ఉంచాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో గుర్తించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 337 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలన్ని 284 ప్రాంతాలలో ఉండగా వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫి కూడా ఏర్పాటు చేశామన్నారు. సూక్ష్మ పరిశీలకులంతా ఎన్నికల సాధారణ పరిశీలకుల ఆధీనంలో విధులు నిర్వహించాల్సి ఉందన్నారు. ఎన్నికల సమయంలో మీరు గుర్తించిన అంశాలపై తయారు చేసిన నివేదికను పరిశీలకులకు ఇవ్వాలన్నారు. మే నెల తొమ్మిదో తేదీన మరోసారి శిక్షణ ఉంటుందన్నారు.12వ తేదీన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్దకు చేరుకుని పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. సందేహాలు నివృత్తి చేసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజన్ సింగ్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎల్ డి ఎం శివకృష్ణ, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ ఏపీఎంఐపి పిడి బి.వి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి మేనిఫెస్టో ప్రజారంజకం



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి మంగళవారం విడుదల చేసిన మేనిఫెస్టో జనరంజకంగా ఉంది. ఆంధ్ర రాష్ట్ర సమగ్ర అభివృద్ధి అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా కూటమి మేనిఫెస్టో ఉందని పలువురు ప్రశంసిస్తున్నారని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. తెలుగుదేశం గతంలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు జనసేన మేనిఫెస్టోలో వెల్లడించిన షణ్ముఖ వ్యూహం అనే పథకాలను ఉమ్మడిగా అమలు చేసే లక్ష్యంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో నేడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ , బిజెపి జాతీయ నేత ఏపీ ఇంచార్జ్ రామ్ నాథ్ సింగ్‌లు కలిసి ఉమ్మడిగా రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగిందని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. వచ్చే ఐదేళ్లు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజల కష్టాలు తీర్చే విధంగా ఈ మేనిఫెస్టోను రూపొందిం చడం జరిగింది ఈ మేనిఫెస్టోకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది. టీడీపీ కూటమి మేనిఫెస్టో హామీ లు గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. మెగా డీఎస్సీపై తొలి సంతకం, వృద్ధాప్య పెన్షన్ రూ.4వేలు, దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలు, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.1500లు, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచితం, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, రూ.3వేలు నిరుద్యోగ భృతి, తల్లి వం దనం ఏడాదికి ఒక్కో బిడ్డకి రూ.15వేలు, మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీ, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి, వాలంటీర్లకు గౌరవ వేతనం నెలకు రూ.10వేలు, ఉచిత ఇసుక, అన్నా క్యాంటీన్లు, భూ హక్కు చట్టం రద్దు, ప్రతి ఇంటికి ఉచిత ట్యాప్ కనెక్షన్, బీసీ రక్షణ చట్టం, పూర్ టూ రిచ్ పథకం, చేనేతకు 200 యూనిట్లు, మరమగ్గాలుంటే 500యూనిట్ల విద్యుత్ ఫ్రీ, కరెంటు చార్జీలు పెంచం, బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్, పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం, పేదలకు నాణ్యమైన ఇంటి నిర్మాణం, పెళ్లి కానుక లక్ష రూపా యలు, విదేశీ విద్య పథకం, పండుగ కానుకల ప్రజల ందరూ చూశారు. జగన్ మేనిఫెస్టో అబద్ధాల మేనిఫె స్టోగా ఉందని, పాత చింతకాయ పచ్చడిలా ఉం ది ఆ మేనిఫెస్టోలో పస లేదు అని సొంత పార్టీ వారే విమర్శిం చారు. అంటే అర్థం చేసుకోండి జగన్ మేనిఫెస్టో నవ్వు లు పాలైంది. పసలేని మేనిఫెస్టో విడుదల చేసి ఓటమిని తానే అంగీకరించా రు. అందుకే జన రంజ కమైన మన కూటమి నేడు విడుదల చేసిన మేనిఫెస్టోకు ప్రజల నుండి అనువిహంగా అనుకూలత వ్యక్తం అయిందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలుగుదేశం అన్నారు.

# రద్దయిన పింఛన్లను పునరుద్ధరిస్తాం: ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి, మేజర్ న్యూస్: వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక రద్దయిన తెదేపా సానుభూతిపరుల పింఛన్లను తిరిగి పునరుద్ధరిస్తామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని 12వ వార్డులో మంగళవారం ఉదయం ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన ముందుగా ధన్వంతరి దత్త పాదుకా క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇంటింటికి తిరిగి పింఛన్లకు అర్హులైన వారిని గుర్తించి అన్ని రకాల సంక్షేమ పథకాలను అందిస్తే నేడు వైకాపా నేతలు కొత్తవి మంజూరు చేయకపోగా టిడిపి సానుభూతిపరుల మద్దతుదారుల నెపంతో దాదాపు 50 పింఛన్లను అకారణంగా తొలగించారన్నారు. మరలా తెదేపా అధికారంలోకి రాగానే పింఛన్లను పునరుద్ధరిస్తామని తెలిపారు. పట్టణంలో త్రాగునీరు సమస్యతో పాటు, పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పలువురు మహిళలు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. నాడు తెదేపా ప్రభుత్వంలో పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాదాపు 85 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో పనులు పూర్తి చేసి పట్టణ ప్రజలకు తాగునీరు అందించలేని అసమర్ధ ప్రభుత్వంగా నిలిచిపోయిందని పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉందన్నారు.

తెదేపా అధికారంలోకి రాగానే పట్టణ ప్రణాళికలు రూపొందించి అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపెడతా మన్నారు. సింగరకొండ సమీపంలో మొదటి దశలో వెయ్యి కి పైగా టిట్కో గృహాల నిర్మాణం చేపట్టి 90శాతం పైగా పనులు పూర్తి చేస్తే ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో రూపాయి కూడా ఖర్చు చేయకపోవడం కక్ష సాధింపు చర్యలు కాదా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక పేదల సొంతింటి కల పెనుభారంగా తయారైందని అధికారంలోకి రావడం కోసం నోటికొచ్చిన అబద్దాలు చెప్పిన ముఖ్యమంత్రి ఇల్లు కట్టుకోడానికి నానా అబద్దాలు చెప్పి పేదలను మోసం చేశాడన్నారు . తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 3,13,832 లక్షల గృహసముదాయాల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా గతంలో ఎన్నడూ లేని విధంగా చెత్త పై, మరుగుదొడ్లపై పన్నులు వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచాడన్నారు. జగన్ రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాబోయేది కూటమి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## టిడిపిలో చేరికలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో తెలుగుదేశం పార్టీలో భారీగా చేరికలు పరంపర కొనసాగుతుంది. దామచర్ల జనార్ధన్ సమక్షంలో 12వ డివిజన్ మరాఠిపాలెంలో సోమిశెట్టి సుబ్బారావు గుప్తా, చెంగలశెట్టి అశోక్, పర్యవేక్షణలో నజీర్ అహ్మద్ దామచర్ల సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం నజీర్ అహ్మద్, సుబ్బారావు గుప్తా మాట్లాడుతూ నిస్వార్థంగా టీడీపీపార్టీలో విశేష సేవలు అందిస్తున్న నజీర్, జాకీర్ కుటుంబ సభ్యుల సమక్షంలో టీడీపీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో భారీగా చేరికలు ఉంటాయన్నారు. ముస్లింల కుటుంబాలంతా టీడీపీలో చేరడం శుభపరిణామన్నారు. ఈ చేర్పులతో ముస్లింలతో పాటు అన్నికులాలు దామచర్లకు మద్దతుగా ఉంటాయన్నారు. రాబోయే రోజుల్లో ఒంగోలులో అన్నికులాల వారిని భారీగా పార్టీలో చేర్పించి జనార్ధన్‌ను 30 వేలకు పైగా మెజార్టీతో గెలిపించేలా కృషి చేస్తానని సుబ్బారావు గుప్తా హామీ ఇచ్చారు. అలాగే మాగుంటను రెండు లక్షల మెజార్టీ గెలిపించి కేంద్ర సహాయ మంత్రిగా చూసేలా కృషిచేస్తామన్నారు. పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 12 వడివిజన్ కార్పొరేటర్ అబ్బూరి శ్రీనుతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ముస్లింలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే,ఎంపిగా టిడిపి అభ్యర్థులను గెలిపించాలని సౌజన్య ప్రచారం

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణం 3, 4 వార్డులలో కందుకూరు టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ని గెలిపించాలనికోరుతూ ఇంటూరి సౌజన్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మూడో వార్డు ఉప్పుచెరువు రాజరాజేశ్వరి గుడి ఏరియా, నాలుగవ వార్డు సాయిబాబా గుడి ప్రాంతాల్లో ఇళ్లు, దుకాణాలకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేయాలని కోరుతూ ఈసారి



తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రచారం చేశారు. ఇద్దరు అభ్యర్థులు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఎంతో మేలు చేశారని, ప్రజా ప్రతినిధులుగా గెలిపిస్తే మీ కష్టసుఖాల్లో తోడుగా ఉంటారని సౌజన్య వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రం బాగు కోరే వాళ్ళందరూ చంద్రబాబు నాయుడుకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని, కందుకూరును అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు నాగేశ్వరరావుకు ఒక్క అవకాశం ఇవ్వాలని సౌజన్య అభ్యర్థించారు. ఈ ప్రచార కార్య క్రమంలో నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ ఘట్టమనేని హరిబాబు, టిడిపి వార్డు అధ్యక్షులు పువ్వాడి కోటయ్య, మచ్చా మనోహర్, చుండూరి మాల్యాద్రి, నందికనుమల లక్ష్మణరావు, పెట్లూరి సుబ్బారావు, చల్లా మహేంద్ర, గుమ్మా శివ, నందనవనం రాము, భవనాసి వెంకటేశ్వర్లు, అత్తంటి శివకృష్ణ, తూమాటి రవిబాబు, అల్లం వెంకటేశ్వర్లు, పువ్వాడి రమేష్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య, బిజెపి పట్టణ అధ్య క్షుడు మన్నేపల్లి వరప్రసాదరావు, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు అమలనాధుని మాలాద్రి, సీనియర్ నాయకుడు నవ్వులూరి రాజేష్, జిల్లా ఎస్టి మోర్చా ఉపాధ్యక్షుడు జగన్నాథం వైకుంఠం, జనసేన నాయకులు తోటమహేంద్ర, ఏకాంబరం అంజయ్య, ఏకాంబరం నరసింహారావు, గొల్ల సుబ్బారావు, ముప్పవరపు వేణు, మంచిరాజు మురళి, నారాయణ,మహిళలు పాల్గొన్నారు.

# గొట్టిపాటికి బ్రహ్మరధం పట్టిన ప్రజలు




దర్శి, మేజర్‌న్యూస్: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది అతి భయంకరమైన చట్టం అని, నియంతలు పాలించే దేశంలో కూడా ఇలాంటి చట్టం ఉండదని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మనం జీవింతంతం కష్టపడి సంపాదించి కొనుక్కున్న చిన్న పాటి ఆస్తిపై కూడా మనకు హక్కులు లేకుండా చేస్తున్నాడని, జగన్ రెడ్డి మన ఆస్తులు కొట్టేసే భయంకరమై న కుట్ర అని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పొలవరం వేంపాడు, రావిపాడు, మారెళ్ల గ్రామాలలో మంగళవారం గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముసలోళ్ళ ఉసురు కొట్టి జగన్మోహన్ రెడ్డి కొట్టుకుపోతాడు తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్పష్టం చేశారు. ముండ్లమూరు మండలంలో మంగళవారం ఉదయం ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు అధికార




దాహంతో జగన్మోహన్ రెడ్డి వృద్ధుల పెన్షన్లలో వారి ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నిన్నటి వరకు సచివాలయాల ద్వారా ఇచ్చిన పెన్షన్లు నిలిపివేసి బ్యాంకుల్లో వేస్తున్నామని చెప్పి మండుతున్న ఎండల్లో ముసలి వాళ్ళను తిప్పుతూ వారి ఉసురు కొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేను నా ప్రచారంలో ముసలి వాళ్ళను పలకరిస్తుంటే వారి ఆవేదన వింటుంటే నాకు చాలా బాధగా ఉంది. పెన్షన్లను కూడా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు పెన్షన్ల కోసం వెళ్లి ఏ ఒక్క ప్రాణం పోయినా అందుకు జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించాలి ఉంటుంది. ఇప్పటికే ఈ రాష్ట్రంలో 30 మందికి పైగా వృద్ధులు ఎండల వేడికి పెన్షన్ల కోసం వెళ్లి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు రాబోయే చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సచివాలయ సిబ్బంది వచ్చి రూ.4వేలు చొప్పున పెన్షన్ అందజేస్తారని అందుకే ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు. అందుకే ఆదరించండి, అభిమానించండి, దీవించండి దర్శి అభివృద్ధికి నేను కట్టుబడి పని చేస్తాను మీ అభివృద్ధి బాధ్యతను నేను తీసుకుంటాను.మీ బిడ్డగా మీ చెల్లిగా మీ ఇంటి బిడ్డగా గొట్టిపాటి బిడ్డగా మీకు మాట ఇస్తున్నాను వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి నాతోపాటు పెద్దలు ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి కూడా గెలిపించాలని ప్రార్థించారు. ఈ ప్రచారంలో మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మిని గెలిపించండి

దొనకొండ, మేజర్‌న్యూస్: టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మికి దర్శి నియోజకవర్గంలో సేవ చేసే అవకాశం కల్పించాలని డాక్టర్ కడియాల హిమజ కోరారు. మంగళవారం సాయంత్రం దొనకొండ పంచాయతీలోని అరబస్తాన్, శివాజీ నగర్, బేతాళపురం, ఆంజనేయస్వామి గుడి వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి ఒక అవకాశం ఇస్తే దర్శి నియోజకవర్గాన్ని నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతామన్నారు. ప్రజాసేవ చేయడానికి రాజకీయాలకు వచ్చామని దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గొట్టిపాటి లక్ష్మిని, ఒంగోలు ఎంపీగా మాగుంట శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా మ్యాక్స్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో నాలుగో ర్యాంకు సాధించిన సబిహా



పొదిలి ,మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా మ్యాక్స్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పొదిలి పట్టణానికి చెందిన షేక్ సబిహా నాలుగో ర్యాంకు సాధించింది. స్థానిక నిర్మలా కాన్వెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 5వ తరగతి చదువుతున్న ఆల్ ఇండియా మ్యాక్స్ అండ్ సైన్స్ టెస్ట్ లో నాలుగో ర్యాంకు సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ రూబీ, సిస్టర్ రాణి, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఎం సుదీర్ఘ ప్రత్యేకంగా అభినందించారు.

# బెట్టింగ్ బాలినేనిని ఓడిద్దాం.. జనార్ధన్ గెలిపిద్దాం





**మొదటి పేజీ తరువాయి** యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం. ఇప్పుడు కంపెనీలన్నీ ఎపి వైపు ఆసక్తిగా చూస్తున్నాయి. రాష్ట్ర భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. 2014లో 16వేల కోట్ల లోటు బడ్జెట్‌లో చంద్రబాబు పాలన ప్రారంభించారు. ఒకే రాష్ట్రం, ఒకేరాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని నిర్ణయించారు. శాసనసభలో అమరావతి బిల్లు తెచ్చారు. అయిదేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రాల సరసన నిలిపారు. ఒక్క అవకాశం మాయలో పడి ముఖ్యంగా యువత తీవ్రంగా నష్టపోయారు. ఉద్యోగాల్లేవు, ఉన్న పరిశ్రమలను పక్కరాష్ట్రానికి తరిమేశారు. కొత్తవి తేలేదు. నాడు ప్రకాశం జిల్లాకు ఏపిపి పేపర్ పరిశ్రమను తెచ్చాం, వైసిపి వచ్చాక దానిని తరిమేశారు. లులూ, అమర్ రాజా, ఫ్యాక్స్ కాన్ వంటివి తరిమేశారు. అవన్నీ పక్కరాష్ట్రానికి వెళ్తుంటే బాధ, ఆవేదన కలిగింది. యువగళం పాదయాత్రతో యువతతో చైతన్యం తెచ్చా, యువత జగన్‌ను తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. పాదయాత్రలో తెలుసుకున్న సమస్యలను మ్యానిఫెస్టోలో పెట్టాం, మొదటి హామీ 20లక్షల ఉద్యోగాల కల్పన. గతంలో ఏ ప్రభుత్వం ఇటువంటి హామీ ఇవ్వలేదు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగిపోయిన అమరావతి పనులు ప్రారంభిస్తాం. రాష్ట్రానికి చెందిన యువత ఇక్కడే పనిచేసేలా ఉద్యోగాలు కల్పిస్తా, ఐటిని క్యాపిటల్‌గా విశాఖను అభివృద్ధి చేస్తాం, మాకు పరదాలు కట్టుకుని తిరగాలని లేదు. భయం మా బ్లడ్‌లో లేదు. మేం ఏనాడు తప్పు చేయలేదు. చెప్పింది చేసి చూపిస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై స్పష్టమైన హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తాం అది చాలా ప్రమాదం, ఒరిజినల్‌పత్రాలు జగన్ వద్ద పెట్టుకుంటారు.

**ఒక్క అవకాశం మాయలో కోలుకోలేని నష్టం...**

తమిళనాడుతో పోరాడి కియా తెచ్చిన ఘనత చంద్రబాబుది. గత ప్రభుత్వంలో 16లక్షల కోట్ల పెట్టుబడులు, 35 లక్షల మంది ఉపాధి కల్పించేందుకు ఒప్పందాలు చేసుకున్నాం. నాడు స్కిల్ డెవల్ మెంట్ సెంటర్ల ద్వారా స్కిల్ అప్ గ్రేడేషన్ వల్ల 1.20లక్షల మందికి ఉద్యోగాలు లభించాయి. చంద్రబాబు పాలనలో 40వేల పరిశ్రమలు, 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయని వైసిపి ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఒప్పుకుంది. 2019లో ఒక్క అవకాశం మాయలో అందరూ పడ్డారు. ఆ మాయ మాటలే రాష్ట్రాన్ని నాశనం చేశాయి. నాడు ఎపి జాబ్ క్యాపిటల్ గా ఉంటే ఈరోజు గంజాయి క్యాపిటల్ గా మారింది, అయిదేళ్లుగా ఒక్క పరిశ్రమ, ఒక్క పెట్టుబడి రాలేదు. మెగా డిఎస్సీ ఇస్తామన్నారు, 2.30లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తాన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ అన్నారు.

**చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టను**

ప్రజాస్వామ్యంలో చట్టాలను కాపాడాల్సిన బాధ్యత జ్యుడీషియరీ, మీడియా, అధికార యంత్రాంగంపై ఉంది. ఇప్పుడు గట్టిగామాట్లాడితే కేసులు పెడుతున్నారు. నాపై 23 కేసులు పెట్టారు. ప్రజలు, యువత తరపున పోరాడినందుకు అడుగడుగునా కేసు పెట్టారు. శాసనసభలో మా తల్లిని అవమానించారు. తాజాగా డీప్ ఫేక్ వీడియోలు పెట్టారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా 4.11 సంవత్సరాలు ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాం. ఈసారి చదువుకున్న వారు బరిలో ఉన్నారు. వారిని శాసనసభకు పంపాల్సిన బాధ్యత యువతపై ఉంది. రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు సిఎంగా ఉండగా శాసనసభలో ప్రజాసమస్యలపై చర్చలు జరిగాయి. 2019 ఎన్నికల్లో రౌడీలు, గూండాలు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లు అసెంబ్లీకి వచ్చాయి. రాజధానిపై మాట్లాడితే శాసనమండలిలో నాపై దాడికి దిగారు.

**ప్రకాశం జిల్లాను ఫార్మా హబ్‌గా మారుస్తాం**

ప్రకాశం జిల్లా నుంచే రాష్ట్రంలో మార్పు మొదలైంది. మహానాడులో మీరు చూపిన ప్రేమ, ఆప్యాయతలే కూటమిని గెలిపించబోతుంది. పౌరుషానికి మారుపేరు ప్రకాశం జిల్లా, పౌరుషం అంటే గుర్తు వచ్చేది ఒంగోలు గిత్త. ప్రకాశం జిల్లా అంటే నాకు ప్రత్యేక అభిమానం. 2019లో ఎదురుగాలిలోనూ నలుగురు శాసనసభ్యులను గెలిపించారు. ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుని చూసే బాధ్యత తీసుకుంటా. వెలిగొండ ప్రాజెక్టు, కాల్వలు తొలి ఏడాది పూర్తిచేసి, సాగు-తాగునీరు అందిస్తాం. ప్రత్యేక విమానంలో రష్యా వెళ్లి బెట్టింగులు వేశారు. అనిల్ యాదవ్‌తో పోటీపడుతున్నారు. డబ్బులు లేకపోతే కంపెనీల నుంచి, గ్రానైట్ ఫ్యాక్టరీలను వసూలు చేశారు. ఒంగోలు ప్రజలు ఆలోచించండి. ఒంగోలు ప్రజలు ఎవరు కావాలో ఆలోచించండి. మీకు ఎలాంటి నాయకత్వం కావాలో ఆలోచించండి. సమ యం లేదు మిత్రమా... రెండువారాలే కీలకం. యువ కులంతా ఆలోచించండి. ఫోన్‌లో తెలిసిన వారిని చైతన్యం తీసుకురండి. భారీ మెజారిటీతో డిజెని గెలిపించండి.

**ఒంగోలును దత్తత తీసుకొని అభివృద్ధి చేయండి: దామచర్ల**

ఒంగోలు ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ రాబోయే 12 రోజులు కసిగా పనిచేయాలి, ప్రతి ఒక్కరూ మంచి మెజారిటీతో ఒంగోలులో టిడిపి జెండా ఎగురవేసేలా కష్టపడాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో 2600 కోట్లతో అభివృద్ధి చేశాం. తాగునీటి స్కీం 165 కోట్లు వెచ్చించాం. వాసు 2 కి.మీ. పైప్‌లైన్ వేయలేకపోయారు. అధికారంలోకి వచ్చాక ఏడాదిలో నీటి సమస్య పరిష్కరించానన్నారు. పోతురాజు కాల్వ సమస్య ఉంది, వర్షం పడితే ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతంలో 85 కోట్లు మంజూరు చేయించాం. వైసిపి వచ్చాక కాంట్రాక్టర్ వదిలేశారు. ఆ పనిని క్యాన్సిల్ చేశారు. టిడ్కో ఇళ్లు 80 శాతం కంప్లీట్ చేశాం. 6 వేలమందికి ఇళ్లు ఇవ్వాలి. వైసిపి వారు దొంగపట్టాలిచ్చారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక పేదలకు 2 సెంట్లు ఇవ్వాలి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేయాలి, ప్రభుత్వం రాగానే పూర్తి చేయాలన్నారు. ఒంగోలును దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని దామచర్ల జనార్ధన్ కోరారు. అనంతరం వైసీపీకి చెందిన 10 డివిజన్ కార్పొరేటర్ బెంగలూరు నరసయ్య, 16వ డివిజన్ కార్పొరేటర్ నాగ భూషణం లోకేష్ సమక్షంలో చేశారు.



**లోకేష్ సమక్షంలో టిడిపిలోకి ఒంగోలు ప్రముఖులు**



ఒంగోలు: ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు యువనేత నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఒంగోలులోని ఎ1 ఫంక్షన్ ఎదుట యువగళం సభా ప్రాంగణంలో పార్టీలో నూతనంగా చేరిన వారికి యువనేత లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్మించేందుకు చంద్రబాబునాయుడు నాయకత్వంలో పనిచేయడానికి కలసి వచ్చే వారందరికీ తమ పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు నేతృత్వంలో పనిచేసేందుకు అన్నివర్గాల వారు టిడిఎ లోకి వస్తున్నారని తెలిపారు. అందరూ కలిసికట్టుగా రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషిచేయాలని, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారందరి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు. పార్టీలో చేరిన ప్రముఖుల్లో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సింగరాజు రాంబాబు, వైసిపి రాష్ట్ర నాయకులు దమ్మాలపాటి రమేష్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ అడ్వయిజర్ సోమిశెట్టి సుబ్బారావు గుప్త, ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కత్తి శివ, మాజీ సర్పంచులు మూగ వెంకటేశ్వర్లు, మూగ ధనలక్ష్మి, మాజీ ఉపసర్పంచులు కొండే సురేష్, మూగ శ్రీనివారావు, సీనియర్ నాయకులు మూగ లక్ష్మణ, తుమ్మకూరి హనుమంతరావు, షేక్ నాగూర్‌వలి, కూరపాటి నగేష్ బాబు, రాయపాటి వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

# కూటమిని తట్టుకొనే శక్తి ఎవరికీ లేదు

**మొదటి పేజీ తరువాయి** తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి పేదల కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని కొనియాడారు. ఆయన మరణానంతరం నారా చంద్రబాబు నాయుడు ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. మహిళలకు టిడిపి పెద్దపీట వేస్తుందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాలు రావాలంటే రానున్న ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల సంక్షేమం టిడిపి, జనసేన, బిజేపి కూటమితోనే సాధ్యమన్నారు. టిడిపి అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలు రానున్న రోజుల్లో పేదల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతాయన్నారు. చీకటి పాలన కావాలో.. స్వర్ణయుగం కావాలో ప్రజలు తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. అబద్దాలతో పేదల జీవితాలతో ఆటలాడుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే కూటమి ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామిని అఖండ మెజార్టీతో గెలిపించాలని బాలకృష్ణ కోరారు. ప్రచార కార్యక్రమానికి వచ్చిన నందమూరి బాలకృష్ణ కు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్రకార్యదర్శి దామచర్ల సత్యలు ఘన స్వాగతం పలికారు. అభిమా నులు పొగాకుతో కూడిన భారీ గజమాలలతో ఘనంగా సత్కరించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అడుగడుగునా బాలకృష్ణకు అపూర్వ స్వాగతం పలుకుతూ పూలవర్షం కురిపించారు. మహిళలు గుమ్మకాయలతో దిష్టి తీసి, హారతులు పట్టారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన బాలకృష్ణ ప్రసంగం వినేందుకు వేలాది మంది టిడిపి, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు తరలి వచ్చారు. దీంతో మండల కేంద్రమైన మద్దిపాడు ఎటుచూసినా కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసి పోయింది. కార్యక్రమంలో యర్రమోతు శ్రీనివాసులు, గొంటు హనుమా రెడ్డి, రేగుల వీరనారాయణ, తుల్లూరి నరసింహారావు, దాసరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.








## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: ప్రశాంత వాతావరణంలో జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ ఐ జనార్ధన్ అన్నారు. కర్లపాలెం మండలం ఏట్రవారిపాలెం గ్రామం లో ఆయన పర్యటించి ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ప్రజలతో మాట్లాడి ప్రశాంత వాతావరణం లో ఎటువంటి అల్లర్లు జరగకుండా ఎన్నికలు జరగటానికి పోలీస్ శాఖ కృషి చేస్తోంది అన్నారు. ఎవరైనా ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి నగదు, మద్యం పంపిణీ చేస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. రాజకీయ పార్టీ అభ్యర్థులు ఎవరైనా గ్రామాల లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరగటానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతికి నివాళులర్పింపించిన సర్పంచ్, మాజీ సర్పంచులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దమ్మన్న వారిపాలెం గ్రామ మాజీ వార్డు మేంబర్ మడసాని చిన్న భార్య మడసాని పద్మావతి అనారోగ్యంతో మృతి చెందారు.ఆమె భౌతిక కాయాన్ని గ్రామ సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ , మాజీ సర్పంచ్లు మడసాని వెంకయ్య కాసాని వర ప్రసాద్ లు సందర్శించి నివాళులు అర్పిం చా రు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## మాగుంట, ఉగ్రలను గెలిపించాలని ఆకుపాటి ప్రచారం



పామూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, కనిగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసిం హారెడ్డిలను ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ ప్రజలను కోరారు. మంగళవారం పట్టణంలో అంకాలమ్మవీధి, ఏకలవ్యనగర్, గణేష్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు,జనసేనాని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి ఉమ్మడి ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని అదేవిధంగా రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి ప్రతి ఒక్కరూ టీడీపీకి అండగా నిలబడి తెలుగుదేశం అభ్యర్థులు మాగుంట, ఉగ్రలను ఆశీర్వదించి భారీమెజా రిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంకటేష్ వెంట పలువురు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# పోటీ చేస్తున్న బాపట్ల పార్లమెంటు స్థానం అభ్యర్థులతో సమావేశం

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఓటర్ల పండుగలా నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ చెప్పారు. పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరపడానికి ఎన్నికల కమిషన్ పనిచేస్తుందని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ తెలిపారు. ఓటర్లు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకునే వాతావరణం కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటర్ కి సమాన హక్కులు ఉన్నాయన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరికి అమలవుతుందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు చిహ్నాల కేటాయింపు జరిగిందన్నారు. కోడ్ ఉల్లంఘిస్తే ఎలాంటి వారిపైనైనా చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అధికారులు పని చేస్తున్నారని వివరించారు. కోడ్ ఉల్లంఘన, ప్రజల సమస్యల పరిష్కార వేదికగా సి-విజిల్ పనిచేస్తుందన్నారు. ఇందులో నమోదయ్యే ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకునే వ్యవస్థ పని చేస్తుందన్నారు. ఎన్నికలు సామరస్యంగా జరగడానికి బరిలో ఉన్న అభ్యర్థులంతా సహకరించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులంతా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుసరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా



చెప్పారు. మే 13వ తేదీన ఎన్నికలు జరపడానికి ఈవీఎం యంత్రాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎన్ఐసి సాఫ్ట్ వేర్ ద్వారా మే ఒకటో తేదీన రెండో దశ రాండమైజేషన్ నిర్వహిస్తామన్నారు. అభ్యర్థుల సమక్షంలోనే పారదర్శకంగా ఆయా పోలింగ్ కేంద్రాలకు యంత్రాలను కేటాయిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సూక్ష్మ పరిశీలకులను నియమించామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను అభ్యర్థులు పరిశీలించవచ్చన్నారు. 11,142 పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు వచ్చాయని, హెూమ్ ఓటింగ్ కొరకు 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, దివ్యాంగుల నుంచి 1,137 దరఖాస్తులు అందాయన్నారు. వారికి నిర్ణయించిన తేదీలలో ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద ఓటింగ్ జరుగుతుందన్నారు.కుల, మతం పేరుతో ఓటర్లను ప్రలోభపెట్టేలా అభ్యర్థులు ప్రచారాలు చేయరాదని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసినా నియమావలని ఉల్లంఘించినట్లేనన్నారు. ప్రభుత్వ స్థలాలలో ప్రచారాలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. రూ.50 వేలకు మించి నగదు ప్రజలు తమ వెంట తీసుకు వెళ్ళరాదని ఆయన తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన తదుపరి వారి ప్రచారాలు, ఖర్చులపై నిఘా ఉంటుందన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థులు రూ.95 లక్షలకు మించి ఖర్చు చేయరాదని వివరించా రు. ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై పి పి టి ద్వారా అవగాహన కల్పించారు. అభ్యర్థులు నిర్వహించే ప్రచారాలు, ర్యాలీలు, సభలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ రకుల్ జిందాల్ అన్నారు. అనుమతులు లేకుంటే ఎన్నికల ప్రవర్తన నియమావళి కింద కేసు నమోదు చేయవలసి ఉంటుందన్నారు. ఇప్పటికే ఆయా పార్టీలకు సంబంధించిన వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణలపై కేసులు నమోదయ్యాయన్నారు. అభ్య ర్థులు ప్రచారాలకు వెళ్లే సమయంలో పోలీసులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని ఆయన సూచిం చారు. ఎన్నికల నిబంధనలపై ఎస్పీ అవగాహన కల్పిం చారు. ఈ సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీల కులు కాజన్ సింగ్, ఎన్నికల వ్యయ పరిశీలకులు అరు ణ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, నోడల్ అధికారి హరికృష్ణ, విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

# రగిలిన కార్మిక చైతన్యం సాధించిన విజయమే మే డే

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతి రంగంలో కార్మికుల ప్రాముఖ్యత మరియు హక్కుల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం మే1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరుపుకుంటారు.ఈ రోజున, ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ విజయాలు, సమాజానికి చేసిన కృషిని జ్ఞాపకం చేసుకుంటూ జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లోకార్మిక దినోత్సవాన్ని జాతీయ సెలవుదినంగా పాటిస్తారు.ఈ సందర్భాన్ని మే డే లేదా వర్కర్స్ డే అని కూడా పిలుస్తారు మరియు శ్రామిక ప్రజలకు విశ్రాంతి దినంగా జరుపుకుంటారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవం చరిత్ర 1889 నాటిది,ఐరోపాలోని పారిస్లోని సోషలిస్ట్ పార్టీల మొదటిఅంతర్జాతీయ కాంగ్రెస్ మే 1ని కార్మికులకు అంకితం చేసి అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా వర్కర్స్ డేగా జరుపుకోవాలని ఒక ప్రకటన చేసింది.1886లో, యు ఎస్ ఏ లోని కొన్ని ప్రాంతాలలో అనేక మంది కార్మికులుఎనిమిది గంటల పనిదినాన్ని డిమాండ్ చేస్తూ సమ్మె చేశారు. సమ్మె యొక్క మూడవ రోజు చికాగోలో హింసాత్మకంగా మారింది మరియు ఈ సంఘటనను ది హేమార్కెట్ ఎఫైర్ అని పిలుస్తారు, ఇది అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఏర్పాటుకు దారితీసింది.కార్మికుల



పోరాటాన్ని మరియు కష్టాన్ని గుర్తించడం వారి హక్కుల గురించి వారికి అవగాహన కల్పించడం, వారు దోపిడీకి గురికాకుండా నిరోధించడం కార్మిక దినోత్సవం లక్ష్యం. ఈ సందర్భంగా కార్మికులున్యాయమైన వేతనాలు, మెరుగైన పని పరిస్థితులుకల్పించాలని కోరుతూ వీధుల్లో పాదయాత్రలు చేశారు.కార్మికులు, కార్మిక ఉద్యమం చేసినచారిత్రాత్మక పోరాటాలు మరియు విజయాలను కూడా మే డే జరుపుకుంటుంది . వివిధ దేశాలలో, కెనడా, యూఎస్ఏలలో వివిధ తేదీలలో కార్మికదినోత్సవాన్ని జరుపుకుంటారు, దీనిని సెప్టెంబర్మొదటి ఆదివారం జరుపుకుంటారు, భారతదేశ1923లో చెన్నైలో మొదటిసారి గా మే 1నదినోత్సవాన్ని జరుపుకుంటారు.

## ఆళ్ళమూడిలో ఇంటింటి ప్రచారం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఆళ్ళమూడి గ్రామంలో మంగళవారం మే 13 వ తారీకు జరుగు ఎలక్షన్ క్యాంపింగ్ కి ప్రచార పర్వంలో బూత్ పరిధిలో నియోజకవర్గ అభ్యర్థి నక్కా ఆనంద బాబు,పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి తేన్నేటి కృష్ణప్రసాద్ లను అఖండ మెజార్టీతో గెలిపిం చవలసిందిగా ప్రజలను చైతన్య పరచడమైనది.చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ ను ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజులపాటి వెంకటేశ్వరరావు,గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి శాలెం రాజు, పల్లి కోన గ్రామ మాజీ సర్పంచులు రాయన్న ప్రసాద్ రావు,మండవ రామకోటేశ్వర రావు, ఎంపీటీసీ దున్న తిరుపతి బాబులతో పాటు ప్రచారంలో టిడిపి నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరోసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా: ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో మంగళవారం హనుమంతునిపాడు, హాజీపురం, కిష్టంపల్లి, దొడ్డిచింతల, సీతారాంపురం, కూటాగుండ్ల, దాసర్లపల్లి, ముప్పలపాడు, రామాయపల్లి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాలంలో ఎమ్మెల్యేగా పనిచేసి కనిగిరికి మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువచ్చి కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి కొరకు నా వంతు సహకారాలు చేశానని మరోసారి అవకాశం ఇస్తే కనిగిరిని కనకపట్నంగా మార్చేందుకు నా వంతు కృషి చేస్తానని హనుమంతునిపాడు నా సొంత మండలంలో పదివేల మెజార్టీతో గెలిపించి మన మండలానికి ప్రత్యేక నిధులను తెచ్చేందుకు వేలుగా మెజార్టీ చూపించాలని మరోసారి ఆశీర్వదించండి రోడ్డుసోలో తెలియజేయడం జరిగింది రాష్ట్రంలో అరాచకపాలన నుంచి విముక్తి చెందాలంటే చంద్రబాబు నయుడు ముఖ్యమంత్రి కావాలని చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాబట్టి ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వసి వేయించి గెలిపించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య దేవిరెడ్డి రఘునాథ కాశిరెడ్డి,ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి ఆర్.టి.ఆర్ రామిరెడ్డి కందుల వెంకట సుబ్బారెడ్డి,





చావలి వెంకటేశ్వర్లు, చీకటి వెంకట సుబ్బయ్య, విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, కోటపాటి శేషయ్య, సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి మోర శశికాంతరెడ్డి, కూరాకుబాల నారాయణ యాదవ్ పెంచికల రామకృష్ణ, కుందురు నారాయణరెడ్డి, యలనాటి చిన్నకోటయ్య, బలసాని కోటయ్య బలరాం పగడాల శ్రీరాములురెడ్డి, మల్లెల తిరుపతయ్య,దారా తిరుపతయ్య, ఆర్నూరి చెన్నయ్య, జనసేన వెంకట్రావు, గట్లా కృష్ణారెడ్డి, శ్రీరాములురెడ్డి చిన్నపురెడ్డి గంటా ఆదినారాయణరెడ్డి, దేవి రెడ్డి రాజా రామిరెడ్డి, గంటా హరినాద్ రెడ్డి, గుమ్మ కొండయ్య, ముక్కు శ్రీనివాసులురెడ్డి, కాటేపల్లిచిన్న ఆవులయ్య, మల్లయ్య, అనంతారెడ్డి, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, బూచి రామకోటిరెడ్డి, బూసి చిన్న కోటిరెడ్డి, దారా నారాయణ, కోటపాటి రమేష్ రెడ్డి, దొడ్డిసింతల సర్పంచ్ కొమ్మ బ్రహ్మారెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్ధరెడ్డి, గాయం సుధాకర్ రెడ్డి, దేవి రెడ్డి వెంకటేశ్వర్లు, చింతలచెరువు శ్రీనివాసరెడ్డి, చింతగుంట్ల ప్రభుదాసు, కొమ్మర్ల అచ్చయ్య ఆచారి, దుగ్గెంపూడి అంకిరెడ్డి, కట్ట రాంబాబు, రాబర్టు, గట్ల కృష్ణారెడ్డి, కుందురు శ్రీరామ్ రెడ్డి, శ్యామల పుల్లారెడ్డి, కావేటి నారాయణ వెంకటేశ్వర రెడ్డి పగడాల వనజ మాలపాటి తిరుపతిరెడ్డి, ముక్కు కోటిరెడ్డి, బత్తుల నాగేశ్వరరావు రెడ్డి, మందలపు అనంతరెడ్డి, మువ్వ రాజేంద్ర, సుంకిశాల రీగన్ మల్లె బోయిన పెద్దన్న తాతిరెడ్డి తిరుపతిరెడ్డి, జిలాని, కొదమల రవికుమార్, కనకరాజు, గట్ల కృష్ణారెడ్డి, దర్శనం హనుమారెడ్డి, వెండి దండి గోపాల్ రెడ్డి, గోరా వెంకటరంగయ్య, కోటపాటి శేషయ్య, పేరుమల బాల చెన్నయ్య, దమ్ము వెంకట చెన్నయ్య, దమ్ము చెన్నకేశవులు, కంచం గురుస్వామి, గూడూరి నెహెమ్యా, గూడూరి ప్రసాదు, గంగవరపు సుబ్బయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం

## - టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాగుంట శ్రీనివాసరెడ్డి





గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం అర్ధవీడు, కంభం, బేస్తవారిపేట మండలాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం మంగళవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో రాచర్ల, కొమరోలు, గిద్దలూరు మండలం, గిద్దలూరు పట్టణ తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది ఎన్డీఏ కూటమి ప్రభుత్వమేనని, అధికారంలోకి వచ్చిన వెంటనే పశ్చిమ ప్రకాశాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసి త్రాగునీరు సాగునీరు అందిస్తామని, పశ్చిమ ప్రకాశం అభివృద్ధి చెందాలంటే మార్కాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని గతంలో తెలుగుదేశం ప్రజా సంఘాలు, వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినప్పటికీని పశ్చిమ ప్రకాశం వాసుల గోడును జగన్ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. రేపు ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే మార్కాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించి నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా గిద్దలూరు పట్టణంలో ప్రధాన సమస్య అయినటువంటి రైల్వే గేట్ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చేస్తామన్నారు. సగిలేరు వాగు మరమ్మత్తులను కూడా చేపడతామన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో నాడు టీడీపీ హయాంలో అశోక్ రెడ్డి కృషితో జరిగిన అభివృద్ధి తప్ప, ఈ ఐదేళ్ల వైసిపి పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని గుర్తు చేశారు. ప్రకాశం జిల్లాలో మాగుంట కుటుంబానికి ప్రజలకు ఎంతో అన్యోన్య బంధం ఉందని, ప్రజలకు సేవ చేయడమే మాగుంట కుటుంబం లక్ష్యం అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్ రెడ్డి గారికి ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. తాము గెలిచిన మొదటి రోజు నుండే నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల అధ్యక్షులు, టీడీపీ, బిజెపి, జనసేన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయలసీమ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ విజేతలకు అభినందనలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కర్నూలు జిల్లాలో ఏప్రిల్ 27, 28వ తేదీలలో తేదీలలో నెట్ నట్స్ ప్రొఫెషనల్ టెన్నిస్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన బాల, బాలికల రాయలసీమ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ నందు గిద్దలూరుకు చెందిన టెన్నిస్ క్రీడాకారులు 8 సంవత్సరముల విభాగంలో యశోదా దేవి, 12 సంవత్సరముల బాలికల విభాగంలో భావన దేవి, బాలుర విభాగంలో సయ్యద్ సాహిల్ ప్రథమ స్థానంలో విజయాలు సాధిం చారు. అదేవిధంగా 14 సంవత్సరముల డబుల్స్ విభాగంలో భావన దేవి, సన ప్రథమ స్థానంలో, సదాజిత్ రెడ్డి, రేవంత్ రెడ్డి ద్వితీయ స్థానంలో విజయాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జీ.కే.మోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుడ్యానికి, ఆరోగ్యకరమైన జీవితానికి ఎంతో ఉపయోగకరమన్నారు. గిద్దలూరు టెన్నిస్ క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సి.హెచ్.రంగారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించి సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.వి.రాఘవులు, టెన్నిస్ కోచ్ సి.హెచ్.మురళీమోహన్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు తల్లిదండ్రులు మొదలైన వారు పాల్గొన్నారు.



# పాములపల్లి 50 కుటుంబాలు వైసీపీలో చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయితీ, పాములపల్లి గ్రామంలో గ్రామ స్థాయి సమావేశ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, వైసిపి పట్టణ ముఖ్య నాయకులకు ఘనంగా స్వాగతం పలికిన గ్రామ స్థాయి వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉడుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాల వల్ల ప్రతి పేద నిరుపేద కుటుంబము లబ్ధి పొందినదని, కరోనా మహమ్మారి సమయంలో అనేక మంది వ్యాధిగ్రస్తులు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో వెంటనే కరోనా చికిత్సని ఆరోగ్యశ్రీలో చేర్చి, అందరికీ ఉచిత వైద్యం అందించిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని, ఇంటి వద్దే పెన్షన్ తీసుకునే విధానం కానీ, రైతు భరోసా కానీ, వాహన మిత్ర కానీ, నాడు-నేడు కింద బడులు, ఆసుపత్రులు నూతనముగా మార్చుకోవడం గానీ, కొన్ని లక్షల మందికి వాలంటరీ వ్యవస్థ ద్వారా, గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థల ద్వారా ఉపాధిని కల్పించిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డికే దక్కిందని, ఇలా చెప్పుకుంటూ పోతే జగనన్న ప్రవేశ పెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు, దేశంలోనే మన రాష్ట్రం అగ్రగామిగా నిలిచేలా చేశాయని, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెలే అభ్యర్థిగా కుందురు నాగార్జున రెడ్డిని, ఎంపి అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆశీర్వదించి అభివృద్ధిని కొనసాగించేలా చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ రెడ్డి సమక్షంలో గ్రామంలోని 50 కుటుంబాలు టీడీపీ నుండి వైసిపిలో చేరారు. గ్రామస్తులు అందరూ కలసి జగనన్న సంక్షేమ పథకాలు గురించి, గ్రామ స్థాయి సమస్యలు గురించి, జరగవలసిన అభివృధి గురించి చర్చించుకున్నారు. రాబోవు ఎన్నికల్లో బాధ్యతాయుతంగా ఐక్యమత్యముగా పనిచేసి వైసిపి పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా కుందూరు నాగార్జున రెడ్డికి, ఎంపి అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించడం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గిద్దలూరు మునిసిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలీ, చెరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పాలుగుళ్ళ నరసింహ రెడ్డి, పాలుగుళ్ల సుబ్బారెడ్డి, సునీల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, లక్ష్మి నారాయణ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, వెంకట రంగా రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, తమ్మిశెట్టి మహానంది వడ్డే, వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత స్వేచ్ఛ ఓటు హక్కే లక్ష్యం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. విస్తృత పర్యటనలో భాగంగా మంగళవారం ఎస్పీ వకుల్ జిందాల్ చీరాల, పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు మండలాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ, చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్, సీఐ కె సోమశేఖర్, సి సీతారామయ్య, ఎస్‌వి రాజశేఖర్‌రెడ్డి, బి శ్రీని వాసరావు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ సిబ్బందికి శిక్షణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో 112- గిద్దలూరు ఎన్నికల అధికారి డీ.నాగజ్యోతి ఆధ్వర్యంలో గిద్దలూరు తహసిల్దార్ ఆఫీస్ నందు పోస్టల్ బ్యాలెట్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ నందు చేయవలసిన విధుల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. పోస్టల్ బ్యాలెట్ పూర్తి చేయు విధానం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి డి.నాగజ్యోతి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ డి.పద్మావతి, గిద్దలూరు తహసిల్దార్ సిద్ధార్థ, కంభం తహసిల్దార్ ఏస్.రామయ్య, ట్రైనింగ్ నోడల్ అధికారి రామ చంద్ర రెడ్డి, పోస్టల్ బ్యాలెట్ సిబ్బంది పాల్గొన్నారు.



# కరణం వెంకటేష్ విస్తృత ప్రచారం ప్రచారం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేషబాబు నియోజకవర్గ నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో మంగళవారం కౌన్సిలర్ గుంటూరు ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులతో కలిసి కరణం వెంకటేష్‌బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి రూపొందించిన మ్యానిఫోస్టో పట్ల రాష్ట్ర ప్రజలు ఆకర్షితులయ్యారని, రానున్న ఎన్నికల్లో మరోసారి వైసీపీ అత్యధిక మెజార్టీతో గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్లు, ఇంచార్జిలు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



# గుర్తు తెలియన మహిళ దుర్మరణం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: రైలు పట్టాలు దాటుతుండా ప్రమాదవాశాత్తు రైలు ఢీ కొని మహిళ మృతి చెందిన దుర్ఘటన మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫారం నంబర్-3 సమీపంలో చోటు చేసుకుంది. జీఆర్పీ ఎస్సై సిహెచ్ కొండయ్య తెలిపిన వివరాల మేరకు రైలు రాకను గమనించక పట్టాలు దాటుతున్న గుర్తు తెలియని మహిళను 3నంబర్ ఫ్లాట్ ఫారంపై నుంచి వేగంగా వస్తున్న రైలు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న జీఆర్పీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసి, మృతురాలుకు సంబంధించిన వివరాలకై దర్యాప్తు చేపడుతున్నారని ఎస్సై కొండయ్య తెలిపారు.



## మాగుంట, ముత్తుముల సమక్షంలో

# టిడిపిలోకి 50 మంది యువకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో పట్టణంలోని 7వ వార్డుకు చెందిన 50 మంది యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. యువత భవిష్యత్తు తెలుగుదేశంతోనే సాధ్యమని రాబోయే రోజుల్లో యువతకు ఉపాధి కల్పించడమే ఎన్డీఏ కూటమి లక్ష్యమన్నారు. టిడిపిలో చేరిన యువత మాట్లాడుతూ గిద్దలూరు పట్టణంలో అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీలో చేరిన మద్దికట్ల నరేంద్ర, ఓదేల మనోహర్, అఖిల్, ఓదేల రాజేష్, డేవిడ్, శ్రీను, ప్రసన్న కుమార్, అనిల్, ఇశ్రాయేలు, భాస్కర్, ఓబయ్య, కిషోర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# మాగుంట, ముత్తుముల సమక్షంలో నాగమణి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో సమాజ్ వాది పార్టీ మహిళా నాయకురాలు అడపాల నాగమణి గిద్దలూరు నియోజకవర్గంలో స్థానిక నాయకుడైన అశోక్ రెడ్డి గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని మద్దతు తెలియజేస్తూ 50 కుటుంబాలతో సహా తెలుగుదేశం పార్టీలో చేరారు. గిద్దలూరు అసెంబ్లీకి సమాజ్ వాది పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నాగమణి, నిన్నటి రోజు తాను వేసిన నామినేషన్‌ను విత్ డ్రా చేసుకొని, మంగళవారం ఉదయం మాగుంట, ముత్తుముల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



## వైసీపీ విజయానికి కలిసి కృషి చేద్దాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి మనమందరం క కలిసి కట్టుగా కృషి చేద్ధామని శాసన సభ్యుడు కరణం బలరాం



కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు. మండలంలోని ఈపూరుపాలెం పంచాయితీ పరిధిలోని ముఖ్య నాయకుల తో మంగళవారం కరణం బలరాం మరియు ఎమ్మెల్యే అభ్యర్ధి కరణం వెంకటేష్‌బాబులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌బాబును, బాపట్ల పార్లమెంట్ అభ్యర్ధిగా నందిగం సురేష్‌ను, ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డిని మరో సారి గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాస రావుతో పాటు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చడం అభినందనీయం

చీరాల, మేజర్ న్యూస్: వేసవిలో ప్రజల దాహార్థిని తీర్చడం అభినందనీయమని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు దాత బీఎస్ రవిని కొనియాడారు. దాత విశ్రాంత సీఐ బీఎస్ రవి పెండ్లి రోజు సందర్భంగా మంగళవారం స్థానిక పేరాల పోలేరమ్మ తిరునాళ్ళలో భక్తులకు మజ్జిగ మరియు చల్లని తాగునీటిని అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ దాత బీఎస్ రవి దంపతులు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురుప్రసాద్, రవి, పూర్ణచంద్రరావు, భాస్కర్‌రావు, దోగుపర్తి వెంకట సురేష్, బ్రహ్మానందం, చెంగళరాయుడు, మేడూరి శ్రీనివాసరావు, గ్రంధి నారాయణమూర్తి, బిట్రా శ్రీనివాసరావు తదితర వాకింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## 'గొట్టిపాటికి' జై కొట్టిన ఏల్చూరు ఎస్సీ కాలనీ వాసులు

సంతమాగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవాసులు సుమారు 50 కుటుంబాల వారు వైసీపీని వీడి టిడిపిలో చేరారు జై పంగులూరు మండలం ముప్పవరం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు గొటి ్టపాటి రవికుమార్ సమక్షంలో స్థానిక టిడిపి నాయకులు చినగాలయ్య ఆధ్వర్యంలో వైసీపీని వీడి టిడిపిలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి గెలుపునకు కృషి చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏల్చూరు ఎస్సీ కాలనీ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల సంక్షేమం వైసీపీతోనే సాధ్యం

– చెవిరెడ్డి ,అన్నాలకు నిండు మనస్సుతో ఆశీర్వదించండి – అన్నా సతీమణి దుర్గాకుమారి,కుమార్తె సౌజన్య, కోడలు అనూష





పొదిలి,మేజర్‌న్యూస్:అన్ని వర్గాల సంక్షేమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నా రాంబాబు సతమణి అన్నా దర్గాకుమారి,కుమార్తె సౌజన్య, కోడలు అన్నా అనుషాలు అన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్ధి అన్నా వెంకట రాంబాబు గెలుపును కాంక్షిస్తూ మంగ్లవారం సాధనిక నేతపాలెం, గుద్దేటివారివీది, తూర్పుపాలెం, తహసి ల్దార్‌వీధి,ఓబులశెట్టివారివీధిలలో వారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు.ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అన్నా రాం బాబును గెలిపించాలని అభ్యర్ధించారు. కార్యక్ర మంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, జల్లా ప్రధానకార్యదర్శి జి శ్రీని వాసులు, మాజీ జడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు, బండి అశోక్,జూపల్లి ఏడుకొండలు, సానికొమ్ము ప్రత్యూష,నగర పంచాయతీ వైకాపా కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మండల మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ,మెట్టు రమణమ్మ,మాజీ ఎంపిటిసి షేక్ గౌసియాబేగం,తాతా లక్ష్మి సింధూరి,తాతా హరిత,తాతా మాధవి,మోరా అరుణ,మోరా సుబ్బమ్మ,దేవిరెడ్డి పుష్పాసుబ్బారెడ్డి, దేవిరెడ్డి రమాంజనేయులు,వరికూటి శిరీషా, గుంటూరి అనురాధ,పుష్ప,ఉడుముల రమణమ్మ, పద్మ,దోర్నాల మౌనిక,లక్ష్మి ,దింటకుర్తి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో సెబ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః మేలో జరగబోవు అసెంబ్లీ మరియు పార్లమెంట్ సాధారణ ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, కమిషనర్, ఐ.పి.యస్.,ఎం.రవిప్రకాష్ ఆదేశాల మేరకు నెల్లూరు, నోడల్ డిప్యూటీ కమిషనర్ కె.హేమంత్ నాగరాజు మంగళవారం చీమకుర్తి పట్టణంలోని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (సెబ్) స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ యెక్క పనితీరును సమీక్షిం చారు. నోడల్ డిప్యూటీ కమిషనర్ కె.హేమంత్ నాగరాజు స్టేషన్ పరిధిలో తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి గ్రామాలల్లో మరియు అనుమానిత ప్రదేశాలలో చేసిన దాడుల గురించి సమీక్షించి తగు సూచనలు ఇవ్వటం జరిగింది. నాన్ డ్యూటీ ఫైడ్ లిక్కర్, అనధికార మద్యం విక్రయాలు మరియు అక్రమ మద్యం నిల్వల గోడౌన్‌ల సమాచారము సేకరించి దాడులు జరపవలసినదిగా మరియు నాన్ డ్యూటీ ఫైడ్ లిక్కర్, అనదికార మద్యం పాత ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయుటకు మరియు వారిపై తగు చర్యలు తీసుకొనవల్సినదిగా, పెండింగ్ వాహనములు, పెండింగ్ కాంట్రాబాన్డ్‌ను త్వరితగతిన డిస్పోసల్ చేయుటకు తగు చర్యలు తీసుకొనవల్సినదిగా ఇన్‌స్పెక్టరను ఆదేశించడమైనది. రాబోవు ఎన్నికల సందర్భంగా మద్యం యెక్క ప్రభావం ఎన్నికల మీద చూపకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు జరుపుటకు వారి యెక్క విధులను సమర్థవంతంగా నిర్వహించవలసినదిగా ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సంబందిత స్టేషన్ ఇన్‌స్పెక్టరు ఇ.మారయ్యబాబు, సన్ ఇన్‌స్పెక్టరు యం.వినీతా రెడ్డి మరియు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

కొమరోలు, మేజర్‌న్యూస్: నాడు-నేడు ఫేజ్ టు కింద మంజూరైన స్కూలు, అంగన్వాడి భవనాలు త్వరితగతిన నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని ఎంఈఓ 2 బి.వెంకటరత్నం మంగళవారం స్థానిక ఎంఆర్సి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలియజేశారు. నాడు-నేడు ఫేజ్ 2 కింద మంజూరైన 13 స్కూల్లు, అంగన్వాడీల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లను నిర్దేశించిన 10 కాం పోనెంట్లకు సంబంధించిన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ, సంబంధిత బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసి సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. పెండింగ్లో ఉన్న పనులను సకాలంలో పూర్తిచేసి, పనులకు సంబం ధించిన రిజిస్టర్‌లను రికార్డులను సక్రమంగా నిర్వహించుకుంటూ, కమిటీ తీర్మానాలు క్యాష్ బుక్కులు, ఓచర్లను సక్రమంగా ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. నాడు-నేడు నిధుల ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేసుకుంటూ, ప్రత్యేకంగా పెండింగ్లో ఉన్న పనులపై, సిపిఎం మెటీరియల్‌పై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ వెంకటేశ్వరరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుస్వామి, శేఖర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# కూటమి అభ్యర్ధులను గెలిపించండి

బాపట్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్ధి వేగేశన నరేంద్ర వర్మరాజు, స్టూవర్టుపురం, బేతపూడి, వెదుళ్లపల్లి, వెదుళ్లపల్లి కొత్తపాలెంలో విస్తృత ప్రచారం చేశారు. పల్లె, పల్లెనా ప్రజలు వేగేశన నరేంద్ర వర్మరాజుకి బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారుతులిస్తూ, విజయతిలకాలను దిద్దుతూ వెళ్లిన ప్రతిచోటా ఆయనకు ఘనస్వాగతం పలికారు. స్థానిక సమస్యలపై ఆయన మాట్లాడుతూ తాగునీరు, వీధిలైట్లు, పంట కాలువల నిర్వహణ, మురుగు కాలువల ప్రక్షాళన, మొదలగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. స్టూవర్టు పురంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వైసీపి పాలనలో వీధిరోడ్లు అసంపూర్తిగా మిగిలాయన్నారు. ఒకటో వార్డులో ట్రాన్స్ ఫార్మర్ లేక నాణ్యమైన కరెంటు కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కమ్యూనిటీ భవనాన్ని నిర్మించి గ్రామాభివృద్ధికి సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు, ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చూపడంతో పాటు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమ తమ దగ్గర అన్ని ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వేగేశన యువతలో ధైర్యాన్ని నింపారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీలు బలపరిచిన నరేంద్ర వర్మ రాజు అనే తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను కుల మతాలకతీతంగా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్తవెలుగులు నింపుతామని వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజలకు హామీ ఇచ్చారు. చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలే కాకుండా ఎన్డీఏ రూపొందించిన మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో సమూలమైన మార్పులొస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను బాపట్ల ఎమ్మెల్యేగాను, అలాగే బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు నియోజకవర్గ పరిశీలకులు సాంబి రెడ్డి, ప్రముఖ న్యాయవాధి, తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్లం హరనాథ రెడ్డి, బాపట్ల జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త నామన శివన్నారాయణ, టీడీపి, జనసేన, బీజేపీ కార్యకర్తలు, సంకీర్ణ పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## త్యాగరాయ గానసభలో 'డా.మద్దాళి' కి ఘనసత్కారం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో జరిగిన వేడుకలల్లో చీమకుర్తి పట్టణానికి చెందిన డా.మద్దాళి మాధవరావుకు ఇంటర్నేషనల్ అచీవర్స్ కౌన్సిల్ అవార్డును అందుకున్నారు. నందిశ్వర కల్చరల్ అకడామి ఎల్సిడిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ సేవారత్న బిరుదుతో ఘనంగా సత్కరించారు. సామాజిక సేవ, ఆధ్మాత్మిక రంగాలల్లో డా.మద్దాళి మాధవరావు 3400 పైగా సేవా కార్యక్రమాలు నిర్వహిం చటం, అంతే కాకుండా 25 సంవత్సరాలకు పైగా మద్దాళి చేస్తున్న సేవలు ఎందరికో మార్గదర్శకం, శ్రీ అభయ కళారాధాన సాంస్కతక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించటం, 32 కు పైగా నంది పురస్కారాలతో పాటుగా ఐదుసార్లు గౌరవ డాక్టరేట్లు, భారత ప్రభుత్వంచే గుర్తించబడిన ఇంటర్నేషనల్ అచీవర్స్ కౌన్సిల్, ఢిల్లీ సంస్థ ద్వారా డా.మద్దాళి మాధవరావు కు అంతర్జాతీయ సేవా పురస్కారాన్ని మానవ హక్కుల సంఘం అధ్యక్షులు డా.చికిత్యా శైలుషి, లిటిల్ చాంప్స్ అకాడమి అధ్యక్షులు సురేష్ బాబు, బుచ్చేశ్వరరావు, ఎం.హెచ్.ఆర్.ఓ.స్టేట్ ఆర్గనైజర్ రామచంద్ర బ్రహ్మశ్రీ జూటూరి కృష్ణమూర్తి, డాక్టరు.బి.నాగరాజు, డాక్టరు.సిసి షైనీ, సామాజికవేత్త జోగి మంగమ్మ , తిరునగరి వెంకట రమణా చేతుల మీదగా అందుకున్నారు. అంతర్జాతీయ పురస్కారం అందుకున్న డా.మద్దాళి మాధవరావును పలు స్వచ్ఛంద సంస్థలు, కళాసంస్థలు, సాహిత్య సంస్థలు, పట్టణ ప్రముఖులు, అభిమానులు అభినందనలు తెలియజేశారు.



# పేదల ఆర్థికాభివృద్ధి వైసీపీ ప్రభుత్వ లక్ష్యం



కనిగిరి, మేజర్‌న్యూస్: పేదల ఆర్థికాభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వైసిపిని సార్వత్రిక ఎన్నికల్లో ఆదరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి దద్దాల మంజు భార్గవి, జడ్పిటీసి కస్తూరిరెడ్డి, ఎంపిపి దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని ఎన్.గొల్లపల్లి, పోలవరం పంచాయతీలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే గా దద్దాల నారాయణ యాదవ్ ,ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సరితరెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, మర్తల వెంటేశ్వర్లు రెడ్డి, పిల్లి లక్ష్మి నారాయణ రెడ్డి, సంగటి మహేంద్ర, వాగుపల్లి సర్పంచ్ ములే గోవిందరెడ్డి, ద్వారశిల శేషిరెడ్డి, మిట్ట రమేష్ రెడ్డి,పోలక సిద్ధారెడ్డి, ముత్యాల సుధాకర్ రెడ్డి, నాగేశ్వరావు, వైస్ ఎంపిపి ధనుంజయ్, ఉడుముల మధుసూదన్ రెడ్డి, చల్లగాలి గురుస్వామి, ఉడుముల లక్ష్మినారాయన రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, ములే గోపాల్ రెడ్డి, శీలం శివారెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ నారాయణ రెడ్డి, వెంకట్ నరసయ్య, బీరం మల్లికార్జున్ రెడ్డి, శ్రీనివాసులు, బేరం కృష్ణ, డప్పు కొట్టు అభి, రాయుడు, మధు, మాలాద్రి, దాసరి రమణయ్య, కొండయ్య పాల్గొన్నారు.

## ఎసిబి కార్యాలయం ఆకస్మిక తనిఖీ

పొదిలి ,మేజర్ న్యూస్ : రానున్న అసెంబ్లీ మరియు పార్లమెంట్ సాధారణ ఎన్నికల సందర్భముగా కమిషనర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, ఎం.రవిప్రకాశ్ ఆదేశాల మేరకు నెల్లూరు నోడల్ డిప్యూటీ కమిషనర్ కె. హేమంత్ నాగరాజు మంగళవారం పొదిలి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ యొక్క పనితీరును ఆయన సమీక్షించారు. అనంతరం స్టేషన్ పరిధిలో తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి గ్రామాలలో మరియు అనుమానిత ప్రదేశాలలో చేసిన దాడుల గురించి సమీక్షించి తగు సూచనలు ఇచ్చారు. నాన్ డ్యూటి పైడ్ లిక్కర్, అనధికార మద్యం విక్రయాలు మరియు అక్రమ మద్యం నిల్వల గోడౌన్ ల సమాచారము సేకరించి దాడులు జరపాలని, నాన్ డ్యూటి పైడ్ లిక్కర్ మరియు అనధికార మద్యం పాత ముద్దాయిలను బైండోవర్ చేయుటకు మరియు వారిపై తగు చర్యలు తీసు కోవాలని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ బి ఈశ్వర రావును ఆదేశించారు. రాబోవు ఎన్నికల సందర్భముగా మద్యం యొక్క ప్రభావం ఎన్నికల మీద చూపకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు జరుపుటకు వారియొక్క విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ఎస్ ఈ బి ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంటింటి ప్రచారంలో చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పొదలకుంట్లపల్లి గ్రామంలో ప్రజలకు జగన్ చేసిన మంచిని వివరిస్తూ ఇంటింటా ప్రచారం గిద్దలూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పొదలకుంట్లపల్లె గ్రామంలో ఇంటింటా ప్రచారాన్ని గిద్దలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల స్పందన చాలా బాగా ఉంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. టిడిపిని ఎవరు నమ్మడం లేదు టిడిపి చెప్పే మాటలను కూడా ఎవరూ నమ్మవద్దు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేటి నుండి పెన్షన్ల పంపిణీ

### - దోర్నాల ఎంపీడీవో నాసర్ రెడ్డి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: నేటి నుంచి ప్రారంభమయ్యే పెన్షన్ల పంపిణీపై దోర్నాల ఎంపీడీవో నాసర్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లబ్ధిదారులెవరూ పెన్షన్ కోసం గ్రామ సచివాలయాలకు రావాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం నేరుగా బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేస్తుందన్నారు. వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికే పరిమితమైన వారు, వీల్ చైర్లో ఉన్న వారికి ఇంటి వద్దే పెన్షన్‌లు పంపిణీ చేస్తారని మిగతా వారికి వారి ఆధార్ కార్డు అనుసంధానమైనటువంటి బ్యాంకు ఖాతాల్లో పింఛన్ జమ అవుతుందని వెల్లడించారు. పింఛన్ దారులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. ఎండ ప్రభావం తక్కువగా ఉన్న సమయంలో ఉదయం లేదా సాయంత్రం వేళల్లో పలు జాగ్రత్తలు పాటిస్తూ బ్యాంకులకు వెళ్లి పింఛన్ తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు బ్యాంక్ అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు.



## బస్సు ఢీ కొని ఒకరికి తీవ్ర గాయాలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని బండ్ల ఆదెమ్మ మెమోరియల్ హాస్పిటల్ గేటు సమీపంలో ఒంగోలు నుంచి చీరాల వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు బైక్‌పై వెళుతున్న షేక్ జబీబుల్లా బైక్ అదుపు తప్పడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. జబీ బుల్లా వేటపాలెం కొలిమిలంప మసీద్ దగ్గర అని గుర్తించారు. సదరు వ్యక్తికి ముఖంపై గాయాలు అయ్యాయి. ప్రమాద స్థితిలో ఉన్న వ్యక్తిని అంబులెన్స్‌లో చీరాల వైద్యశాలకు తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.



## ఎన్నికల ప్రచారంలో తాటిపర్తి వనజ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని తిమ్మాపురం దోర్నాల గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం ఎర్రగొండపాలెం వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ వదిన తాటిపర్తి వనజ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె గ్రామంలోని ఎస్సీ పాలెం తిమ్మాపురం గ్రామంలోని తదితర చోట్ల ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలన్న పేద ప్రజల అభివృద్ధి చెందాలి అన్న తిరిగి జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేయాలని ఆమె ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పాంప్లెట్లు పంచుతూ రాబోవు ఎన్నికలలో మే 13న వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి తాటిపర్తి చంద్రశేఖర్ ఎమ్మెల్యే అభ్యర్థికి ఇద్దరికీ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలోని కార్యకర్తలు నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికి ప్రతి చోటకు తీసుకెళ్లి అందరికీ పరిచయం చేస్తూఓట్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు వెన్న కాశిరెడ్డి, సర్పంచ్ చిత్తూరి హారిక, ఎంపీపీ గుమ్మ పద్మజా ఎల్లేష్, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ బొగ్గరపు రమేష్, రావికింది రామారావు, పళ్ళ మల్లిఖార్జున, డమం వెంకటేశ్వర్లు, మండ్ల రాములు, వెంకటసుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, చిట్యాల యోగి రెడ్డి, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, యక్కంటి మల్లారెడ్డి, బుజ్జి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా మేనిఫెస్టోతోనే అభివృద్ధి సాధ్యం

### - ఎన్నికల ప్రచారంలో బూచేపల్లి, నందిని

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రజా ప్రయోజనాలకు అద్దంపట్టె మేనిఫెస్టోను అమలు పరచగల వైఎస్సార్ సీపీకే ఓటు వేసి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, సతీమణి నందిని తూర్పు గంగవరం గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో వారి వెంట నడి చారు. జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు నేరుగా అందాయని సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాదరెడ్డికి,ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జిలు సిహెచ్ మస్తాన్ రెడ్డి, ఎం.నరసింహ రెడ్డి, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి ,మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి, మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వై.శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్‌పర్సన్ వై.యల మంద రెడ్డి, జిల్లా యూత్ వింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి భీమిరెడ్డి నాగ మల్లేశ్వరరెడ్డి, జిల్లా పార్లమెంట్ యూత్ ప్రధాన కార్యదర్శి జక్కల రామకృష్ణ, సొసైటీ మాజీ డైరెక్టర్ గువ్వల వెంకట శ్రీనివాసులు రెడ్డి, నాయకులు కటకం శెట్టి శ్రీనివాసరావు, గుజ్జల యోగిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, తిరపతి రెడ్డి, గూడ ప్రసాదురెడ్డి, సయ్యద్ లతీఫ్, సంగు కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు అండగా తెదేపా: హర్షవర్ధన్

### ఒకటో వార్డులో తెదేపా ఎన్నికల ప్రచారం

అద్దంకి, మేజర్ న్యూస్: బీసీలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని గొట్టిపాటి హర్షవర్ధన్ అన్నారు. పట్టణంలోని ఒకటో వార్డులో ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ఆయన కుమారుడు హర్షవర్ధన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి పర్యటిస్తూ మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ ను, ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం హర్షవర్ధన్ మాట్లాడుతూ జగన్ పాలనలో ముస్లింలకు చాలా నష్టం జరిగిందని అనేక పథకాలను రద్దు చేశారని అన్నారు. తెదేపా హయాంలో పేద ముస్లింల కొరకు అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని ముస్లింల ఆర్థిక ఎదుగుదలకు ప్రోత్సాహం అందించిన విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. విదేశీ విద్యా పథకం ద్వారా వచ్చే లబ్ధిని కూడా ఆపేసిన జగన్ కు ముస్లింల ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు అండగా ఉందని, యాదవులకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించడమే కాకుండా పథకాలలో పెద్దపీట వేస్తూ గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవిని పుట్టా సుధాకర్ యాదవ్ నియమించడం ఒక చరిత్ర అన్నారు. అదేవిధంగా యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి తద్వారా యాదవ సోదరులు జీవన ప్రమాణానికి చేయూతనందించడం జరిగిందని అన్ని వర్గాల ప్రజలకు సమపాలన అందించిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తుందని వారికి అయ్యే ఖర్చు పార్టీ భరిస్తుందని హర్షవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు, తదితరులు ఉన్నారు.





## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

పొదిలి ,మేజర్ న్యూస్ : మండే ఎండల్లో స్థానిక విశ్వనాధపురం లో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ గురై అగ్నిప్రమాదం జరిగింది. బొమ్మరిల్లు బేకరీ పక్కన ఉన్న ఎలక్ట్రికల్ షాప్ లో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో అంటుకున్న మంటలు పక్కనే ఉన్న ఏపీ ఆర్టీసీ ప్రైవేట్ ఆన్లైన్ బుకింగ్ సెంటర్ కు అంటు కోవడంతో మంటలు చలరేగా యి. దీంతో ప్రైవేట్ ఆన్లైన్ బుకింగ్ సెంటర్లోనీ కంప్యూటర్లు ,సామాగ్రి, నగదు పూర్తిగా కాలిపోయాయి. ప్రమాదాన్ని గమనించిన హొంగార్డు సింగారెడ్డి రంగారెడ్డి, గూడూరి వినోద్, వీరిశెట్టి సురేష్ లు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది రాకపోయినా తమ ప్రాణాలు పణంగా పెట్టి మంటలను ఆర్పారు.ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.ఈ ప్రమాదంలో సుమారు నాలుగు లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు.సంబంధించిన శాఖ అధికారులు స్పందించి నష్టపరిహారం అందించి తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.



## ఒక్కసారి అవకాశం ఇవ్వండి ! నేనేంటో నిరూపించుకుంటా:వేగేశన



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల పట్టణంలో గల 21,22,23 వార్డుల్లో విస్తృత ప్రచారం చేశారు. వెళ్లిన ప్రతి చోటా ప్రజలు వేగేశన నరేంద్ర వర్మ రాజుకి బ్రహ్మరథం పట్టారు, స్థానిక సమస్యలపై ఆయన మాట్లాడుతూ హామీ ఇచ్చారు, వీధిలైట్లు, మురుగు కాలువల ప్రక్షాళన, దోమలు నివారణ మొదలగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. బడుగు,బలహీన, మైనారిటీ వర్గాల జీవితాలు బాగుపడాలంటే? సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీలు బలపరిచిన నరేంద్ర వర్మ రాజు అనే నన్ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను కుల మతాలకతీతంగా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్తవెలుగులు నింపుతామని వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజలకు హామీ ఇచ్చారు. చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలే కాకుండా ఈ ప్రాంతం బిడ్డగా లోకల్ మేనిఫెస్టోను సిద్ధం చేసి అధ్వానంగా ఉన్న రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ వ్యవస్థ ప్రక్షాళన, మొదలగు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని వేగేశన ప్రజలకు భరోసా ఇచ్చారు. అలాగే బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, సంకీర్ణ పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# జగన్‌కు ఓటేస్తే...రాష్ట్రానికి చీకటి రోజులే

**కూటమితో రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి**
**కక్ష సాధింపుతో రాష్ట్రానికి అధోగతి**
**– ఎన్నికల శంఖారావంలో కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి**
**అన్నంబోట్లవారిపాలెం, ఏడారిపల్లి, తిమ్మరాజుపాలెం, చెన్నుభొట్ల అగ్రహారం, బోడవాడ, పర్చూరులో విస్తృత ప్రచారం**

పర్చూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్‌కు ఓటేస్తే...రాష్ట్రానికి చీకటి రోజులే వస్తాయని, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి జగన్ వికృత ఆనందాన్ని పొందుతున్నాడని తెలుగుదేశం జనసేన బిజెపి ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం అన్నంబోట్లవారిపాలెం, ఎడారిపల్లి, తిమ్మరాజు పాలెం, చెన్నుబొట్ల అగ్రహారం, బోడవాడ, పర్చూరులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు మరి కొద్ది రోజుల్లో స్వర్ణ యుగం రానుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. సామాన్యులు మొదలుకొని వ్యాపారుల వరకు అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ప్రతిపక్షం, ప్రజలపై కేవలం కక్ష సాధింపు చర్యల కారణంగానే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడన్నారు.లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించే పట్టిసీమ పోలవరం ప్రాజెక్టులను సైతం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేసులు మాఫీ కోసం పెట్టబడిన పార్టీ వైసిపి అని ఎద్దేవా చేశారు. పార్టీలో తగిన ప్రాధాన్యత లేని కారణంగా ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు తెలుగుదేశం పార్టీలోకి వలసలు పెరిగాయన్నారు.ఐదు సంవత్సరాల అవినీతి పరిపాలన రాష్ట్ర వెనుకబడిపోయిందన్నారు. కులాల మధ్య మతాల మధ్య వర్గాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేస్తున్నాడని మండి పడ్డారు. ఒకటో తారీకు ఉద్యోగులకి జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రం జగన్ అవినీతి పరిపాలనలో గంజాయి రాష్ట్రంగా మారిపోయిందన్నారు. దీనివల్ల యువత నిర్వీర్యం అయిపోతుందని ఈ దుస్థితి నుంచి బయటపడాలి అంటే ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. మన ఓటు మన భవిష్యత్తును నిర్ణయించాలి ప్రతి ఒక్కరు ఓటు ద్వారా చైతన్యం కావాలన్నారు. మాస్క్ ఇవ్వలేదని అడిగాన కారణంగానే డాక్టర్ సుధాకర్ ఎలా హింసించి చంపారు తెలిసిన విషయమే అన్నారు. దళిత బిడ్డలను విదేశీ విద్యకు దూరం చేశారన్నారు.గత ప్రభుత్వం అంబేద్కర్ విదేశీ విద్యానిధి పేరిట దళిత విదేశాల్లోచదివించిందని,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించారన్నారు.

**అడుగడుగున బ్రహ్మరథం....**

ఎమ్మెల్యే ఏలూరికి ప్రజలు అడుగడుగున నీరాజనం పలికారు. హారతులు దిష్టితీస్తూ విజయీభవ అంటూ వీరతిలకం దిద్దారు. వైసిపి అరాచక సమర్థ పాలనను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. రాష్ట్ర భవిష్యత్తుకు మన బిడ్డల భవిష్యత్తుకు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలంటూ మహిళలు నినదించారు. మహిళలు, యువత, చిన్నారులు సైతం ప్రచారంలో పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు న్యాయం చేసేలా కూటమి మేనిఫెస్టో

**టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర**



కనిగిరి, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాలకు మేలు చేకూరుస్తుందని కనిగిరి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు .స్థానిక అమరావతి గ్రౌండులో ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో 2024పై మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేయడం జరుగుతుందని తెలిపారు. వృద్ధాప్య పెన్షన్ 3 వేల నుండి 4 వేలకు, దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచనున్నట్లు చెప్పారు. 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు రూ.1500లు ,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితం ప్రయాణం సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తల్లి వందనం క్రింద ఏడాదికి ఒక్కో బిడ్డకి 15 వేలు ఇస్తామని తెలిపారు .ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం క్రింద ఇవ్వనున్నట్లు తెలిపారు. వాలంటీర్లకు గౌరవ వేతనం నెలకు 5 వేల నుండి 10 వేలకు పెంచుతున్నట్లు చెప్పారు. గృహనిర్మాణ దారులకు ఉచితంగా ఇసుక ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పేదల కోసం అన్నా క్యాంటీన్లు పునఃరుద్ధరించడం జరుగుతుందన్నారు. భూ హక్కు చట్టంను రద్దు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఇంటికి ఉచిత ట్యాప్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. బీసీ రక్షణ చట్టం తీసుకొస్తామని తెలిపారు. పూర్ టూ రిచ్ పథకం, చేనేతకు 200 యూనిట్లు, మరమగ్గాలుంటే 500యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ చార్జీలు పెంచమని పేర్కొన్నారు. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామన్నారు. పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం, పేదలకు నాణ్యమైన ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. పెళ్లి కానుక క్రింద లక్ష రూపాయలు, విదేశీ విద్య పథకం, పండుగ కానుకలు ఇవ్వడం జరుగుతుందని వివరించారు .టీడీపి ఎప్పుడూ ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనారిటీల వైపే తెదేపా ఉంటుందని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల మేలుకోరే తెదేపా ను ఆదరించి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి షేక్ ఫిరోజ్, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, షేక్ షరీఫ్, సంధాని, అహ్మద్, బ్రహ్మం గౌడ్, చినరామిరెడ్డి, పి.రమేష్, బుల్లా బాలబాబు, అచ్చాల రవి తదితరులు ఉన్నారు.

## రిమ్స్ సూపరిండెంట్‌గా డా॥ దుర్గాదేవి బాధ్యతలు స్వీకరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు జిజిహెచ్ (రిమ్స్) సూపరిండెంట్‌గా డా జి. దుర్గా దేవి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పని చేస్తున్న సూపరిండెంట్ డా భగవాన్ నాయక్ పదవి విరమణ చెయ్యడంతో ఈ మేరకు డా దుర్గా దేవి బాధ్యత లు చేపట్టారు. ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా ఏ. ఏడుకొండల రావు , ఆర్ఎంవో డా. హనుమంత రావు, డిప్యూటీ డైరెక్టర్ డా. మంజుల డిప్యూటీ సూపరిండెంట్ డా. బాలాజీ నాయక్, డా. ప్రభాకరరావు సమక్షంలో ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భగా డా. దుర్గాదేవి మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సహకారం తో ప్రజలకి మంచి సేవలు అందించి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భగా ఏడి లక్ష్మి కుమారి, ఏఓ రమణమ్మ, ఏఆర్ఎంవోలు అనిల్, చైతన్య, డా తిరుమల రావు, తదితరులు అభినందనలు తెలిపారు. డా జి దుర్గా దేవి బెంగళూరు రామయ్య మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ఏండి సైకాలజి చేశారు. ఒంగోలు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో వైస్ ప్రిన్సిపాల్‌గా, హెచ్‌వోడిగా పనిచేస్తున్నారు.

## రాయపాటి జగదీష్‌కు బండి శ్రీనివాసరావు మద్దతు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు స్వతంత్ర పార్లమెంట్ అభ్యర్థి రాయపాటి జగదీష్‌కు ఏపీ ఎన్జీవో మాజీ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు సంపూర్ణ మద్దతు తెలిపారు. యువత విద్యార్థులు రాజకీయాలకు వచ్చినప్పుడు మార్పులు సాధ్యమవుతుందన్నారు. సిపిఎస్ రద్దు, ఓపిఎస్ అమలు చేస్తామని టిడిపి, వైసిపిలు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టలేదన్నారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో ఢిల్లీ స్థాయిలో పోరాటం చేసి ప్రత్యేక హోదా కోసం ప్రధానమంత్రిని ముట్టడించినాడని, ప్రకాశం జిల్లా రామాయపట్నం పోర్టు ట్రిపుల్ ఐటీ ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం కోసం నిత్యం విద్యార్థి యువత సమస్యల కోసం పోరాటం చేస్తూ సాధించారని, ఉద్యోగస్తులు అందరూ కూడా రాయపాటి జగదీష్‌కి అండగా ఉండి గెలిపించాలని ఆశీర్వదించాలని కోరారు.

## సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి : పెద్దిశెట్టి వరలక్ష్మీ

**దామచర్ల, మాగుంటను గెలిపించండి**

**29వ డివిజన్‌లో టిడిపి, జనసేన బృందం ఎన్నికల ప్రచారం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి, ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని 29వ డివిజన్‌లో ఎన్నికలు ప్రచారం చేశారు. 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి ఆధ్వర్యంలో కొనిజేడు బస్టాండ్ సెంటర్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. మాగుంట, దామచర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల నాగేశ్వరరావు, కందులు పద్మ పోతంశెట్టి దుర్గాప్రసాద్, జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి దండే అనిల్, 29వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు పోతంశెట్టి శ్రీ పాద సాయి, డివిజన్ టీడీపి భూత్ ఇన్చార్జులు ఎండ్లూరి నాగేశ్వరరావు, గుంజి విజయలక్ష్మి, నాయకులు డీలక్స్ మస్తాన్, సయ్యద్ రబ్బాని, షేక్ సుభాని, అయినాబత్తిన వెంకటేష్, చెన్ను శివ, దేవరకొండ నవీన్ బాబు, పసుపులేటి ప్రభు, కండ్లగుంట మస్తాన్ బాబు, మన్నేపల్లి శ్రీను, గుర్రం ఆకాష్, శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు ఏలూరి వెంకటేష్, తదితర కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్... అతి భయంకరమైన చట్టం

అద్దంకి, మేజర్‌న్యూస్ : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది అతి భయంకరమైన చట్టమని, ఈ చట్టం అమలయితే జీవితాంతం సంపాదించుకున్న చిన్నపాటి ఆస్తులపై కూడా మనకు హక్కు లేకుండా



పోతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని మైలవరం గ్రామంలో మంగళవారం రాత్రి ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి పర్యటిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు కాగానే అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం 16 వేల కోట్ల రెవెన్యూ లోటు ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పరుగులు పెట్టించారని, ఐదు సంవత్సరాల చంద్రబాబు పాలనలో ఒక్క రూపాయి విద్యుత్ చార్జీ గాని, బస్ చార్జీలు గానీ పెంచలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తెలంగాణతోపాట 43% ఫిట్మెంట్ ఇచ్చామని,





ఉద్యోగుల వయోపరిమితిని 58 నుంచి 60 ఏళ్లకు పెంచామని తెలిపారు. చిన్న పిల్లలకు విద్యను దూరం చేసి స్కూళ్ల ను విలీనం చేసిన జగన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజల ఆస్తులు లాక్కునేందుకు రాష్ట్రంలో తరతరాల నుంచి కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ వ్యవస్థను తొలగించి జగన్ రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ చట్టం తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చట్టం అమలు అయితే అధికారుల నిర్ణయమే ఫైనల్ అవుతుందని ప్రజలకు కోర్టుకు వెళ్లే అధికారం కూడా ఉండదని అన్నారు. వైకాపా నేతలకు ఎవరు ఇల్లు నచ్చిన, పొలం నచ్చిన అధికారుల వద్దకు వెళ్లి వారి పేరు రాయించుకుంటారని ప్రజల ఆస్తుల ఒరిజినల్ పత్రాలు జగన్ వద్ద పెట్టుకుని మనకు జిరాక్స్ పేపర్లు మాత్రమే ఇస్తారన్నారు. జగన్ రెడ్డి తీసుకువచ్చిన ఈ భయంకరమైన చట్టాన్ని తెలుగుదేశం అధికారంలోకి రాగానే రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆమంచి విజయానికి కృషి చేస్తాం

చీరాల, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి ఆమంచి కృష్ణమోహన్ విజయానికి కృషి చేస్తామని చీరాల మరియు బాపట్ల నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకుడు దేవరపల్లి రంగారావు అన్నారు. స్థానిక క్రైస్తవ సంఘు ఫాస్టర్లతో మంగళవారం దేవరపల్లి రంగారావు స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా దేవరపల్లి రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి ఆమంచి కృష్ణమోహన్‌ని గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్స్ దాసి పీటర్ రమేష్, రెవరెండ్ మూకిరి రత్నశేఖర్, దేవరపల్లి డేవిడ్, లక్ష్మణరావు, డి అనిల్‌కుమార్ తదితర స్టీరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్నికి ఆహుతైన అరటి పంట: రూ.4 లక్షలు నష్టం

బల్లికురవ, మేజర్‌న్యూస్: మంగళవారం మండల పరిధిలోని కొప్పెరపాలెం గ్రామానికి చెందిన వాకా వెంకటేశ్వర రెడ్డికి చెందిన రెండున్నర ఎకరం అరటి తోట అగ్నికి ఆహుతైంది. వివరాల్లోకి వెళితే ఉప్పమాగులూరు పంచాయతీ పరిధిలోది లెవెన్ కె.వి.విద్యుత్ వైర్లు తెగి పడటంతో మంటలు చెలరేగి అరటి పంట మొత్తం కారిపోయింది. దాదాపు నాలుగు లక్షల పైనే ఆస్తి నష్టం జరిగిందన్నారు. అప్పులు చేసి పంట సాగు చేశామని, ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటని కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వం తమకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు కోరారు.



## ఆడబిడ్డలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు : గొట్టిపాటి ఝాన్సీ







పంగులూరు, మేజర్ న్యూస్: ఆడబిడ్డలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు లాంటిదని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా మహిళలను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని అద్దంకి ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సతీమణి గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. కల్లంవారిపాలెం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా వారి శ గొట్టిపాటి ఝాన్సీ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ ఆడబిడ్డలకు తెలుగుదేశం పార్టీ పుట్టిళ్లు అని, ఆస్తిలో సమాన హక్కు కల్పించి, డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసింది అని తెలిపారు. దేశంలోనే మొట్టమెదటి సారిగా మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందించారన్నారు. ఆర్టీసీ కండక్టర్లను చేసి, ఎస్సైలుగా, డీఎస్పీలుగా మగవారితో సమానంగా అవకాశాలు కల్పించిన ఘనత టిడిపి కే దక్కుతుందని అన్నారు. మగ వారి కంటే మహిళలు స్వశక్తితో ఎక్కువ డబ్బులు సంపాదిస్తున్నారు.అదేవిధంగా సూపర్ సిక్స్ తో మహాశక్తి కింద ఆడబిడ్డ నిధితో ఏడాదికి రూ.18 వేలు,18 ఏళ్లు పూర్తయి ఫించన్ వచ్చే వరకు ఆడబిడ్డ నిధి. తల్లికి వందనం పథకం క్రింద ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి ఏడాదికి రూ.15 వేలు,ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి రానుందని మహిళలకు టిడిపి తోనే మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు మహిళ నాయకులు గొట్టిపాటి వెంకటరత్న కుమారి, బాచిన నీరజ, టిడిపి,జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి, వైసీపీలను ఓడించండి: సీపీఎం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో బీజేపీ దాని మిత్రపక్షాలైన టీడీపీ జనసేన దాని తొత్తుగా మారిన వైసీపీలను ఓడించాలని సీపీఎం ప్రజలకు పిలుపునిచ్చింది. స్థానిక సుందరయ్య భవన్‌లో మంగళవారం నియోజకవర్గ స్థాయి సమావేశం నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న నియోజకవర్గ కన్వీనర్ షేక్ మాబు మాట్లాడుతూ బీజేపీ దాని భాగస్వామ్య పక్షాలను దానికి తొత్తుగా వ్యవహరిస్తున్న వైసీపీలను ఓడించాలని ఇండియా వేదికలో ఉన్న వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ బాపట్ల పార్లమెంటు సంతనూతలపాడు అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మాబు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ఆర్ఎస్ఎస్ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గత 10 సంవత్సరాల కాలంలో ప్రజలకిచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు. మత ప్రాతిపదికన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి కావలసిన ప్రయత్నాలను చేస్తూ ఉందన్నారు. దేశంలో నిరుద్యోగం తీవ్రస్థాయిలో పెరిగిపోయిందని, వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి, కార్పొరేట్లకు బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తా ఉందన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ సంపదను మొత్తాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతూ ఉందన్నారు. ప్రశ్నించే వారిపై ఉపా చట్టం ద్వారా నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి దేశాన్ని ఆర్థికంగా దివాలా తీస్తూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న బిజెపిని దాని పొత్తు పార్టీలను ఓడించి ఇండియా వేదికలోని కాంగ్రెస్ పార్టీ తరఫున బాపట్ల పార్లమెంటుకు పోటీ చేస్తున్న జెడి శీలంను, సంతనూతలపాడు అసెంబ్లీకి పోటీ చేస్తున్న పాలపర్తి విజేష్ రాజ్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు కాలం సుబ్బారావు, ఉబ్బా ఆదిలక్ష్మి, పూసపాటి వెంకట్రావు, బంకా సుబ్బారావు, పల్లాపల్లి ఆంజనేయులు, టి.శ్రీకాంత్, ఏ.వెంకటేశ్వర్లు, కే.పెద్దబ్బాయి, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పనికి ఆహార పథకం సృష్టికర్త కొప్పులు రాజును గెలిపించండి

**- ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఓటర్లకు విన్నపం**

కందుకూరు, మేజర్‌న్యూస్: పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి మాజీ నెల్లూరు జిల్లా కలెక్టర్ కొప్పుల రాజును అఖండ మెజారిటీతో గెలిపించాలని కందుకూరు రూరల్ మండలంలో కొండముడుసు పాలెం, మోపాడు ,బద్దిపూడి గ్రామాల్లో విస్తృత ప్రచారం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఇంటింటి ప్రచారం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 5 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు.ఒక లక్ష చదువుకున్న యువతకు యువ న్యాయం,ప్రతి పేద కుటుంబానికి ఒక మహిళకు నారీ న్యాయం ఒక లక్ష రూపాయలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే ఈ పథకాలన్నీ అమలు చేసే బాధ్యత రాహుల్ గాంధీ ది అనని అన్నారు. రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు కొప్పుల రాజు అని ఆయనను గెలిపిస్తే కందుకూరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాడని ఆయన నెల్లూరు జిల్లా కలెక్టరు గా ఉన్నప్పుడు మద్యపాన నిషేధ ఉద్యమాన్ని దోబ గుంట రోశమ్మ నెరవర్తించిన సారా నిషేధ ఉద్యమాన్ని ప్రత్యక్షంగా పరోక్షంగా బలపరిచిన గొప్ప వ్యక్తి రాజు అని కొనియాడారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి గౌస్‌మోహిద్దీన్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని దళితులకు మైనారిటీలకు అండ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని దళిత వాడల్లో విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ ప్రచారంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు దండాల కృష్ణ,ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్,యూత్ కాంగ్రెస్ నాయకులు షరీఫ్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు మిరియాల పవన్ కుమార్ సునీత్ తదితరులు పాల్గొన్నారు.



## కరణం వెంకటేష్‌బాబును గెలిపిస్తాం



చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి కరణం వెంకటేష్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని కాంగ్రెస్ పార్టీ నుంచి వైసీపీలోకి చేరిన నాయకులు అన్నారు. స్థానిక రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయంలో మంగళవారం వాడరేవు పంచాయితీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు కరణం బలరాంను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరణం వెంకటేష్‌బాబుకు మా పూర్తి మద్దతు తెలుపుకుంటున్నామని ఆయన విజయానికి తమ వంతు పూర్తి సహాయ, సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రామకృష్ణ, కోనాడ అరుణ్‌కుమార్, పిక్కి పెద్ద కోదండ రాజు, సూరాడ సత్తయ్య, ఎరిపిల్లి అప్పలరాజు, ఓసిపిల్లి దేవుడు, ఓసిపిల్లి జగన్నాధం, విక్కి ఆది అన్న, ఇమాన్యుల్, బొండు దేవుడు, పిరిపిల్లి యేసు, కొవ్వూరి దేవరాజు, పిక్కి చిన్న, పిక్కి గోవిందు, పిక్కి కోదండ, కారే రాము, ఆటో అప్పలరాజు తదితర వాడరేవు పంచాయితీ పరిధిలోని నాయకులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకే మన ఓటు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కృష్ణంశెట్టిపల్లి గ్రామంలో గిద్దలూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మనందరి ప్రజా నాయకులు కేపీ నాగార్జున రెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల వైసీపీ కన్వీనర్ పూలి రామకృష్ణ రెడ్డి, ముత్యాలపాటి రంగనాయకులు, పెరమారెడ్డి నరేంద్రరెడ్డి, గ్రామ సర్పంచ్ దాసరి ఎలిజబిత్, ఎంపీటీసీ నరాల వెంకట సుబ్బమ్మ, అంబటి అంకిరెడ్డి, కంపెనీ కోటీశ్వరుడు, పానం సుబ్బారెడ్డి, నాగిరెడ్డి పుల్లారెడ్డి, ఖాదర్ రెడ్డి అన్న, కాశిరెడ్డి, దాసరి అబ్రహం, నారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాలి రమణ, మాధవ రెడ్డి, పాణ్యం కోటేశ్వర్ రెడ్డి, నాయకులు, స్థానిక పంచాయతీ నాయకులు, మహిళ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2న యం.ఆర్.పి.ఎస్ సమావేశం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఒంగోలు యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి కూటమి అభ్యర్థులకు మద్దతుగా వారి విజయానికై ఈనెల 2వ తేదీన సాయంత్రం 4 గంటల నుండి దర్శి నియోజకవర్గం దొనకొండ మండల కేంద్రం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా యం. ఆర్. పి. ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. యం.ఆర్.పి.ఎస్ జిల్లా ఇంచార్జ్ తొరటి ఆనంద్ మాదిగ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ మాదిగ, కిరణ్ కుమార్ మాదిగ, మార్కు మాదిగ, అయ్యన్న మాదిగ, సుమన్ మాదిగ, ప్రభాకర్ మాదిగ పాల్గొన్నారు.

## మే డే శుభాకాంక్షలు: ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: కార్మికుల శ్రమ దోపిడీపై ప్రపంచ శ్రామికవర్గాలు చేసిన త్యాగాలు మరియు సుదీర్ఘ పోరాటాల ఫలితమే నేడు ప్రపంచ కార్మికలోకం అనుభవిస్తున్న 8 గంటల పని విధానం. మే 1న పోరాట దినంగా ప్రకటిం చినది. శ్రమ దోపిడీకి చరమగీతం పాడిన రోజే మే డే కార్మిక దినోత్సవం అయినది. కార్మిక మహొధ్యమంలో వీరులు చేసిన త్యాగాలు పోరాటాలు స్మరించుకొని, వారికి నివాళులు అర్పించి, మే డే దీక్షాదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని కోరుచూ కార్మికులకు, ప్రజలకు మే డే శుభాకాంక్షలు గిద్దలూరు శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అన్నా రాంబాబు తెలియచేశారు.

## సీఎం సభకు తరలివెళ్లిన వైసీపీ శ్రేణులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గం టంగుటూరు మండలంలో ప్రచార కార్యక్రమంలో భాగంగా వస్తున్న నేపథ్యంలో జరుగుమల్లి మండలం వైసీపీ శ్రేణులు మండల సీనియర్ నాయకుడు దగ్గుబాటి శంకర్ రెడ్డి నేతత్వంలో భారీగా ప్రజలు తరలి వెళ్లారు. అయితే రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండేపి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు చంద్రగిరి ఎమ్మెల్యే ఒంగోలు వైయస్సార్ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్టు సీనియర్ నాయకుడు దగ్గుబాటి శంకర్ రెడ్డి తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 2024లో కొండేపి నియోజకవర్గంలో జండా ఎగరవేయడం ఖాయమంటూ మరోసారి గుర్తు చేశారు.

# అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు







చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుస్తూ వారి జీవితాలను మార్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. మంగళవారం చెరుకుపల్లి మండలంలోని తుమ్మలపాలెం, బలుసుల పాలెం, ఆరుంబాక,కావూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రేపల్లె వైసిపి అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ తో కలిసి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావాల్సిన చారిత్రాత్మక అవసరం ఎంతైనా ఉందన్నారు. రేపల్లెలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గణేష్ ను, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీ మోపిదేవి కోరారు. వైసిపి అభ్యర్థి డాక్టర్ గణేష్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రచారానికి తిరుగుతున్న సందర్భంలో విశేష స్పందన కనిపిస్తుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరు తమ స్టార్ క్యాంపెయినర్లు అని తెలిపారు. కులమతాలు పార్టీలకు అతీతంగా సంక్షేమం పథకాలను అమలు చేసిన ఘనత సీఎం జగన్ దే అని అన్నారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని మే 13వ తేదీన ప్రతిపక్ష పార్టీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారని డాక్టర్ గణేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, వైఎస్ఆర్ పార్టీ యువ నాయకులు మోపిదేవి రాజీవ్, ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్, జడ్పిటిసి సభ్యురాలు మర్రివాడ పావని ప్రసాద్, సర్పంచుల సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షుడు చీరాల ప్రసాదరెడ్డి,తుమ్మలపాలెం సర్పంచ్ చీరాల చెంచుదేవి, ఆరంబాక సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు, అప్పిరెడ్డి,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దర్శి ఎన్నికల బరిలో 11 మంది అభ్యర్థులు



దర్శి, మేజర్‌న్యూస్: 2024 సాధారణ ఎన్నికల విషయమై సోమవారం జరిగిన నామినేషన్లు ఉపసంహరణ తుది ప్రక్రియలో 103 దర్శి అసెంబ్లీ నియోజక వర్గంలో జాతీయ, రాష్ట్ర గుర్తింపు పొందిన పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు నలుగురు, గుర్తింపు లేని రిజిస్టర్డ్ పార్టీల అభ్యర్థులు ఐదుగురు, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ఇద్దరు బరిలో ఉన్నారని ఆర్.ఓ యం.వి.ఎస్ లోకేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా ఈ నియోజకవర్గానికి సంబంధించిన 220 సర్వీస్ ఓటర్లకు ఓటింగ్ కు అవకాశం కల్పిస్తూ ఎలక్షన్ కమీషన్ వారి ఆమోదంతో ఆర్మీ పర్సనల్‌కి ఆన్లైన్ ద్వారా బ్యాలెట్ పంపడం జరిగిందని తెలిపారు. ఫారం 7ఎ ద్వారా తుది జాబితా నమూనా ఎలక్షన్ కమీషన్ వారి ఆమోదం కొరకు చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ వారి కార్యాలయం నకు ఒక బృందం, పోస్టల్ బ్యాలెట్ ముద్రణకు ఒక బృందం, ఓటింగ్ మెషిన్‌లో బ్యాలెట్ ముద్రణకోసం మరొక బృందం ఆర్మ్డ్ పోలీస్ వారితో పాటు పంపించడం జరిగింది. అంతేకాక నియోజవర్గం మొత్తానికి 113 మంది ఓటర్లు హెూం ఓటింగ్ అవకాశం కల్పించమని కోరి ఉన్నారని తెలిపారు. వారి సమ్మతం తెలియజేస్తూ వారు ఇచ్చిన ఫారం 12 డిని బూత్ లెవెల్ అధికారులు, సెక్టార్ ఆఫీసర్స్ తీసుకోవడమైనది. ఇప్పటివరకూ పలు రాజకీయ పార్టీలు వివిధ రాజకీయ పార్టీల కార్యకలాపాలకు ఎలక్షన్ కమిషన్ వారి సువిధ పోర్టల్ నందు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు అన్నీ పరిశీలించి వారికి పెర్మిషన్లు ఇవ్వడం జరుగుతుంది. వారి ఖర్చుల వీడియోగ్రఫీ చేస్తూ క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుంది. ఇప్పటివరకూ జరిగిన ఖర్చులు వారి వారి పార్టీల ఖర్చు మొత్తానికి జమ కాగా, అభ్యర్థులు ఖరారు అయిన తర్వాత నుండి వారి చేస్తున్న కార్యకలాపాలు ఖర్చు లు అన్నీ అభ్యర్థుల పేరునే జమ అవుతాయని అన్నీ రాజకీ య పార్టీల అభ్యర్థులకు, వారి ప్రతినిధులకు తెలియ జేయడం జరిగింది. అంతేకాక మోడల్ కోడ్ ఉల్లం ఘనలకు పాల్పడితే ఎలక్షన్ కమీషన్ వారి ఉత్తర్వులకు అనుగుణంగా కేసులు నమోదు చేయడంతో పాటు వారి అభ్యర్థిత్వానికి కూడా ఇబ్బంది కలగవచ్చు అని హెచ్చరించారు.

# వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి



దర్శి, మేజర్‌న్యూస్: వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవాలంభించి ప్రజలను ఇబ్బందులుకు గురి చేశారని, జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయాని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. కురిచేడు మండలంలోని కాశీపురంకు చెందిన 40 కుటుంబాలు వైకాపా ను వీడి గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టిడిపిలో చేరారు. పావులూరి వెంకటసుబ్బయ్య, పావులూరు శేఖర్ సాదం బాలరాజ్ సమక్షంలో దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో సుమారు 40 కుటుంబాలు వైసిపి పార్టీని వేడి తెలుగుదేశం పార్టీలో చేర్చడం చేరారు. సాదం పెద్ద అచ్చయ్య, సాధన నారాయణ, సాదం వెంకటనారాయణ, ఊసుల్ల ఎల్లయ్య (వైస్ ప్రెసిడెంట్), ఊసుల్ల వెంకటేశ్వర్లు, చిక్కంటి రాజయ్య, చిక్కంటి వెంకటేశ్వర్లు, కాటిబోయిన వెంకటేశ్వర్లు, కాటిబోయిన వెంకటసుబ్బయ్య, కటిబోయిన వెంకటేశ్వర్లు, కాటిపోయిన ఆదినారాయణ, సారం ఏడుకొండలు, సంపతి సుబ్బయ్య, గడ్డం పోలయ్య, గడ్డం పెద్దన్న, కిల్లర్ శీను, సాధించిన శ్రీను, పూసల గంగులు, సాధించిన యోగయ్య, ఊసుల వీరనారాయణ, సారం నారాయణ, సారం వీరనారాయణ (మాజీ సర్పంచ్), ఊసుల చిన్న ఎల్లయ్య, సాహసం లక్ష్మీనారాయణ, పల్లె చిన్న యోగయ్య, పల్లె లింగయ్య, పల్లె పెద్ద లింగయ్య, పల్లె యిర్మీయా, పల్లె ప్రసంగి, సారం పెద్దరాజులు, సాధన చిన్న ఆవులయ్య, సాదం శేషయ్య పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురిచేడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిడతల నేమిలయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సాధనకు ఐక్యత అవసరం: వినుకొండ రాజారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ కార్మికులారా ఐక్యం కాండంటూ నినదించిన రోజు ప్రపంచ స్థాయి కార్మికులు హక్కులు సాధించిన రోజు మేడే అని, ఉద్యమం జరిగే రోజుల్లో రోజుకు 14 గంటల పని దినాలు ఉన్నాయని మన దేశంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎనిమిది గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టి చట్టాన్ని చేశారని, మహిళలకు సమాన హక్కుతో పాటుగా సమాన వేతనాన్ని కూడా ఇవ్వాలని చట్టాన్ని రూపొందించి మేడేకు నిర్వచనం పలికినారని ప్రపంచంలో అసంఘటిత కార్మికుల ఐక్యతే హక్కుల సాధనకు దోహదం పడ్డాయని ఈ రోజుల్లో హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం పిడికిలి బిగించి ఎలుగెత్తి పోరాడి సాధించాలని, హక్కుల కోసం భిక్షం ఎత్తకుండా హక్కుల పోరాటంలో కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని తద్వారా విజయాలు సాధించాలని అదే మే డేకు సరైన నిర్వచనం అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు నేడు గుంటూరులో మేడే సందేశాన్ని వివరించారు.

## బాలకృష్ణ ర్యాలీకి తరలిన కూటమి శ్రేణులు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: హిందూపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మంగళవారం చేపట్టిన స్వర్ణాంధ్ర సాధికార యాత్ర, భారీ ర్యాలీకి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీల కూటమి, తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ నేతృత్వంలో మద్దిపాడు మండలం నుండి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో 300 బైకులు, 50 కార్లలో భారీ ర్యాలీగా మండలంలోని అన్ని గ్రామాల నుండి, తెలుగు యువత, కార్యకర్తలు, నూతనోత్సాహంతో సంతనూతలపాడు తరలి వెళ్లారు. ర్యాలీని మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ దేవ భక్తుని ప్రసాదరావు, పాటిబండ్ల అజయ్ బాబు, మండవ గోపీచంద్, రావి నరసింహా రావు, చింతల శ్రీనివాసరావు, నాయుడు భానుచందర్, పోకూరి శ్రీనివాసరావు, ముళ్ళూరి మురళి, అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు తాళ్లూరు మండలంలో గొట్టిపాటి లక్ష్మి ప్రచారం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి బుధవారం తాళ్లూరు మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. బెల్లం కొండావారిపాలెం, కొత్త పాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం కొర్రపాటి వారి పాలెం, శివరాంపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారన్నారు. టిడిపి, జనసేన, బిజెపి, కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని కోరారు.

# గ్రామాభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం







ముండ్లమూరు, మేజర్‌న్యూస్ గ్రామాలలో అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గా లోకేష్ అన్న చేసిన సమయం లో రాష్ట్రం లోని అన్ని గ్రామ లకు సి. సి. రోడ్డులు వేశారని దర్శి ఎన్. డి. ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలం లోని గంగన్న పాలెం, జమ్మల మడక,, మక్కెన వారి పాలెం, పూరీమెట్ల, రామకృష్ణ పురం, నాయుడు పాలెం, తమ్మలూరు, ఉమామహేశ్వర పురం గ్రామాలలో గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్ తోబుట్టువులు కు కూడా న్యాయం చేయని జగన్ రాష్ట్రం లోని మహిళల కు ఏమి న్యాయం చేస్తాడని అన్నారు. వైకాపా ప్రభుత్వం లో మహిళా లకు రక్షణ లేదని, ఈ ఐదేళ్లు కాలంలో వేధింపులు పెరిగి పోయాయాని అన్నారు. వైకాపా సోషల్ మీడియా తో తన పై అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని, మాకు సోషల్ మీడియా ఉందని కాక పోతే దిగజారుడు రాజకీయం మేము కాని మా పార్టీ కార్యకర్తలు చేయమని, వారి తోబుట్టువులు అయితే ఇటువంటి అసత్య ప్రచారాలు చేస్తారా అని అన్నారు. సేవకురాలుగా పని చేసి దర్శి ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎమెల్యే గా తనకు, యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి కి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

- సేవకురాల్లు గా పనిచేస్తా
- తోబుట్టువులు కు న్యాయం చేయని జగన్ రాష్ట్రం లోని మహిళలు కు ఏమి న్యాయం చేస్తాడు.
- వైకాపా సోషల్ మీడియా లో నామీద అసత్య ప్రచారాలు చేయిస్తున్నారు

## నూర్ బాషా సంఘం అధ్యక్షులుగా చాంద్ బాషా ఏకగ్రీవం



దర్శి, మేజర్‌న్యూస్: మండల నూర్ బాషా సంఘం అధ్యక్షులుగా షేక్ చాంద్ బాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దర్శి మండల నూర్ బాషా సంఘం సర్వ సభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు షేక్ మీరా వలి, ఖాసీం సాహెబ్ ఆధ్వర్యంలో జరిగింది. మరో 16 మందితో కమిటీని ఏర్పాటు చేశారు.

## దామచర్లతోనే ఒంగోలు అభివృద్ధి సాధ్యం: యోగయ్య యాదవ్

**- 12వ డివిజన్‌లో దామచర్లతో కలిసి ఎన్డీయే కూటమి నేతలు ఇంటింటా ప్రచారం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దామచర్లతోనే ఒంగోలు నిమోజకవర్గం అభివృద్ధి చెందుతోందని బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ ఓటర్లకు సూచించారు. 12వ డివిజన్ మరాఠీ పాలెంలో యోగయ్య యాదవ్, షేక్ రియాజ్‌తో కలిసి దామచర్ల ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు అందజేసి, టిడిపి గెలుపుకు అండగా నిలవాలని కోరారు. ఈ ప్రచారంలో టిడిపి, జనసేన, బిజేపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నెల్లూరు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజును గెలిపించండి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నెల్లూరు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజును గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కందుకూరు రూరల్ మండలంలో కొండముడుసు పాలెం, మోపాడు, బద్దిపూడి గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 5 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఒక లక్ష చదువుకున్న యువతకు యువ న్యా యం, ప్రతి పేద కుటుంబానికి ఒక మహిళకు నారీ న్యా యం ఒక లక్ష రూపాయలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే ఈ పథకాలన్నీ అమలు చేసే బాధ్యత రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు కొప్పుల రాజు గెలిపిస్తే గెలిపిస్తే కందుకూరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాడని, ఆయన నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా ఉన్నప్పుడు మద్యపాన నిషేధ ఉద్యమాన్ని దోబ గుంట రోశమ్మ నెరవర్తించిన సారా నిషేధ ఉద్యమాన్ని ప్రత్యక్షంగా పరోక్షంగా బలపరిచిన గొప్ప వ్యక్తి కుప్పులు రాజు అని కొనియాడారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి గౌస్ మైద్దీన్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని, దళితులకు మైనారిటీలకు అండ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని దళిత వాడల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు దండాల కృష్ణ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు షరీఫ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు మిరియాల పవన్ కుమార్, సునీత్ పాల్గొన్నారు.

# కల్లూరి కుటుంబాన్ని పరామర్శించిన మాగుంట రాఘవ రెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్ : మంగళవారం కంభాలపాడులో ఆదివారం ఆటో బోల్తా కొట్టడంతో గాయాలుపాలైన కల్లూరి రవికుమార్ రెడ్డి సోదరుడు విజయభాస్కర్ రెడ్డి మాగుంట రాఘవరెడ్డి, బెజవాడ సురేష్ రెడ్డి, యేరువ రాంభూపాల్ రెడ్డి, కల్లూరి రవికుమార్ రెడ్డిలు పరామర్శించారు. వారి ఇంటికి వెళ్లి భాస్కర్ రెడ్డి తల్లిని, కుమారున్ని, కూతుర్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. మాగుంట రాఘవ రెడ్డి వెంట మాజీ జడ్పీటీసీ ఆవులూరి యలమంద, కాటూరి నారాయణ ప్రతాప్, బెల్లంకొండ విజయలక్ష్మి శ్రీనివాస్, మండల టి.డి.పి అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, మాజీ సర్పంచ్ కాటూరి చిన్న బాబు, యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ ఆవులూరి కోటేశ్వరరావు, షేక్ రసూల్, ఉలవా గోపీ, ఆవులూరి నాయుడు, శ్రీసలగాలా రామయ్య, యజమాని చెన్నకేశవులు, ఎస్ఎల్ నాయుడు, మాజీ ఎంపిటిసీ గుడిపాటి దాసు, జవాజీ వెంకటేశ్వర్లు, జవ్వాజీ నర్సింహారావు (శైలు) తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తు పై ఓటు వేసి విజయ్ కుమార్ ని గెలిపించండి





మద్దిరాలపాడు మేజర్‌న్యూస్: మద్దిరాలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ గారు. 2024 మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నాగులుప్పల పాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొన్ని ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మ్యానిఫెస్ట్ పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి మీ విజయ్ కుమార్ ని మరియు బాపట్ల పార్లమెంట్ %చీణాూ% అభ్యర్థి శ్రీ. తేనెటి కృష్ణ ప్రసాద్ గారిని ఆశీర్వాదించాలని ప్రార్ధించిన సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ.బి.ఎన్. విజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్,క్లస్టర్ ఇంచార్జి గుమ్మడి సాయిబాబా మండల సెక్రటరీ కాకర్ల లక్ష్మి వరప్రసాద్,దివి పున్నారావు,మరెళ్ల వెంకట శేషయ్య,పాద శ్రీధర్,గ్రామ పార్టీ అధ్యక్షులు పెనుబోతు సునీల్,మండల మాజీ జడ్పీటీసీ షేక్ ఖాజావలి,గ్రామ సర్పంచ్ స్వర్ణ అనురాధ, నెప్పల కృష్ణమూర్తి,తాళ్లూరు కృష్ణారావు, నెప్పల శివకృష్ణ,తాళ్లూరి శ్రీ ఆంజనేయులు, పాలడుగు మురళి,జనసేన నాయకులు, కొనిజెటి ధనుష్, సాయి చరణ్,నెప్పల వాసు,కాటా శ్రీనివాసరావు వద్దినేని నరేంద్ర,చెరుకూరి రమేష్,నెప్పల శ్రీకాంత్ స్వర్ణ కిషోర్,అంచుబోగు మత్తయ్య,బరక మస్తాన్, సిరిమల్లె జకరయ్య,లామా జీవరత్నం,సైదా,చాత్రగడ్డ శ్యామ్ సన్,కంకణాల ఆంజనేయ ప్రసాద్,బరకం ఏసోబు,మానం భార్గవ్ మరియు మండలం నాయకులు ,గ్రామ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.